VISALAANDHRA Phone 5301
ఉదయం
Regd No; H 230

విశాలాంధ్ర

702760

సంపుటి 18, సంచిక 93] విజయవాడ 1—7—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. 44—00	....	రు. 58—00
6 నెలలకు	రు. 22—00	....	రు. 29—00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
నెలకు	రు. 3-75	....	రు. [illegible]—00

జనరల్ మొబుటుకు భారతరాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జూన్ 29

కాంగో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు అధ్యక్షుడు జనరల్ మొబుటుకు శుభసందేశం పంపారు.

సింగరేణి గనుల పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యవైఖరి

ఈ ప్రధాన పరిశ్రమ రక్షణకు రాష్ట్ర ప్రజలందరూ ఆందోళనచేయాలని కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

గనుల నిర్వహణకు కేంద్రం యివ్వవలసిఉన్న రు. 4 కోట్లు వెంటనే యివ్వాలని డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూన్ 30

సింగరేణి బొగ్గుగనుల పరిశ్రమలపట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ, యీ వారం యిక్కడ సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం ఒక తీర్మానం గావించింది. పరిశ్రమ దుస్థితి ఫలితంగా ఏర్పడిన భారాన్ని రిట్రెంచ్‌మెంటుల ద్వారా, కరువుభత్యం నిరాకరించడం ద్వారా కార్మికవర్గంపైకి నెటివేయజూస్తున్న యాజమాన్యం వైఖరినిగూడా యీ తీర్మానం తీవ్రంగా ఖండించింది. గనుల నిర్వహణకు కేంద్రం ఇవ్వవలసిన రు. 4 కోట్లు తక్షణం యివ్వాలని డిమాండ్ చేసింది.

ఈ ప్రధాన పరిశ్రమ రక్షణకు రాష్ట్ర ప్రజలందరూ ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేసింది.

సింగరేణి బొగ్గు గనులకు సహాయం చేయకుండాను నిధుల మంజూర్లను తిరస్కరించటంలోను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానానికి ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం తన నిరసనను వ్యక్తపరుస్తూ తీర్మానించింది.

డి.ఎ. పెంపును తిరస్కరిస్తూ, భారాన్ని ఉద్యోగులమీదికి నెట్టివేయటానికి ప్రయత్నించటము గాకుండా పెద్ద సంఖ్యలో రిట్రెంచిమెంట్ గావిస్తామని బెదిరిస్తున్న మేనేజ్‌మెంట్ వైఖరినికూడా కార్యదర్శివర్గం ఆ తీర్మానంలో నిరసించింది. తీర్మానం ఇంకాఇలా ఉంది:

సింగరేణి బొగ్గు గనులు ప్రధానం ప్రభుత్వ రంగం రాష్ట్ర ప్రభుత్వ ఆధీ

మిగతా 2వ పేజీలో

నెప్ట్యూన్ గ్రహం

జపాన్ శాస్త్రజ్ఞులసమాచారం

టోక్యో, జూన్ 30

సౌరకుటుంబంలోని నెప్ట్యూన్ గ్రహం చుట్టుకొలత లోగడ శాస్త్రజ్ఞులు ఊహిస్తూ వచ్చినదానికంటె 12 శాతం అధికం. ఆ గ్రహంచుట్టుకొలత 50 వేల కిలోమీటర్లు అని జపాన్‌కు చెందిన ఖగోళశాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

లోగడ శాస్త్రజ్ఞులు ఊహించిన దానికంటె యీ గ్రహోపరితలంపై ఉష్ణోగ్రత కూడా చాలా హెచ్చు అనివారు చెబుతున్నారు.

టోక్యో విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు ఖగోళ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ఫలితాలను యీ వారం ఒక వ్యాసం రూపంలో వెలసించారు.

ఫ్రాన్స్ ఎన్నికల 2వ రౌండ్ ప్రారంభం

పారిస్, జూన్ 30

ఫ్రాన్స్ సార్వత్రిక ఎన్నికల రెండవ రౌండ్ పోలింగ్ నేడు ప్రారంభమైంది.

తొలుత పోలింగ్ చురుకుగా ప్రారంభమైన మూడు గంటల తరువాత మందగించింది. గతవారంలో జరిగిన మొదటి రౌండ్ పోలింగ్ జరిగినంతటి ఉత్సాహంగా నేడు పోలింగ్ జరగలేదు.

నాగాలాండ్ పోరాట విరమణ పొడిగింపు

కొహిమా, జూన్ 30

నాగాలాండ్ పోరాట విరమణను మరో మాసంరోజులపాటు పొడిగించారు.

నేటి రాత్రితో అంతమౌతున్న పోరాట విరమణను జూలై 31 అర్ధరాత్రి వరకు పొడిగిస్తూ నేడు ఉత్తర్వు చేయబడింది.

నాగాలాండ్ పరిస్థితి మొత్తంమీద ప్రశాంతంగా వుంది. చైనా శిక్షణ పొందిన రహస్య నాగాలకు, భద్రతా దళాలకు మధ్య కొహిమా సమీపంలో జూన్ 7 న తీవ్రమైన పోరాటం జరిగిన తరువాత రాష్ట్రంలో మరే ఘటనా జరగలేదు.

విద్యావేత్తలకు గాడ్గిల్ లేఖలు

4వ ప్రణాళిక ముసాయిదాపై సూచనలను ఆహ్వానిస్తూ

న్యూఢిల్లీ, జూన్ 30

చతుర్థ పంచవర్ష ప్రణాళిక వైఖరిపై ప్రణాళికా సంఘం రూపొందించిన డాక్యుమెంటుపై తమ సూచనలను తెలుప వలసిందిగా ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ గాడ్గిల్ విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లకు, సాంకేతిక సంస్థల, పరిశోధనా సంస్థల డైరెక్టర్లకు లేఖలు వ్రాశారు.

ప్రణాళికకు సంబంధించి వారి అభిప్రాయాలు, వారికి ఉద్దేశించిన కార్యక్రమాలపై చర్చలను నిర్వహించగలరన్న ఆశాభావాన్ని ప్రొ గాడ్గిల్ ఇటీవల వారికి వ్రాసిన లేఖలో వ్యక్తం చేశారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక ప్రతిపాదనలకు సంబంధించిన సమస్యల గురించి కళాశాలల్లో స్టాఫింగ్ ఫోరంలలో అధ్యయనం చేసేందుకు విద్యావేత్తలకు, విద్యార్థులకు ప్రోత్సాహమిచ్చినట్లయితే అది ఎంతో సహాయపడగలదని తెలిపారు.

అటువంటి అధ్యయనాలు, చర్చలకు ఏ విధంగానైనా సహాయం చేయడానికి ప్రణాళికా సంఘం సంతోషిస్తుందని తెలియజేశారు.

సౌర కుటుంబంలో మరో గ్రహం ఉనికి

ఇటలీ శాస్త్రవేత్త వెల్లడి

ఫాయిన్జా (ఇటలీ), జూన్ 30

ప్రొఫెసర్ రాఫిల్ బెండాండీ అనే ఇటాలియన్ శాస్త్రవేత్త ఒకరు సౌర కుటుంబంలో ఏదో కొత్త గ్రహాన్ని యిటీవల కనిపెట్టారు.

ఈ గ్రహం సూర్యునికి బుధ గ్రహానికి మధ్య [illegible] వుంది అని ఆయన చెబుతున్నారు.

ఇది భారీ దూరదర్శినులకూడా అందుబాటులోలేదు. అయినా సౌర కుటుంబం గురించి, వివిధ గ్రహాల మధ్య [illegible] ఆకర్షణ, వికర్షణ శక్తులను గురించి లెక్కగట్టి, తాను యీ కొత్త గ్రహం ఉనికిని కనిపెట్టానని ఆయన చెబుతున్నారు.

ప్రొఫెసర్ రాఫిల్ వయస్సు 78 సంవత్సరాలు. ఫాయిన్జా నగరంలో నిన్న ఆయనకు గొప్ప సన్మానం జరిగింది. ఈ సందర్భంలో ఆయన యీ కొత్త గ్రహానికి సంబంధించిన సమాచారాన్ని వెల్లడించారు.

37 సంవత్సరాల క్రితమే యీ గ్రహాన్ని తాను కనిపెట్టాననీ, అయితే పూర్తిగా పర్యాలోచన చేసుకునేవరకూ, ప్రపంచానికి యీ విషయం వెల్లడించరాదని భావించానని ఆయన చెప్పారు.

ప్రొఫెసర్ రాఫిల్ నగరంలోని ఉదారులు యిచ్చిన విరాళాలతో స్వంతంగా నిర్మించుకున్న ఒక ప్రయోగశాలలో అనేక సంవత్సరాలుగా పరిశోధనలు చేస్తున్నారు. నిన్నటి సన్మానం సందర్భంలో ఆయన ఆ ప్రయోగశాలను నగర కార్పొరేషన్‌కు దఖలుపరిచారు.

విజయవాడపోలీసుహింసలపాలైన

స్త్రీమృతదేహం గుర్తింపు

గుడివాడ తాలూకాలో

(మా ప్రత్యేక విలేకరి)

విజయవాడ జూన్ 30

దొంగతనం చేసిందనే అనుమానంపై విజయవాడ తాలూకా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి తీవ్రంగా హింసించగా, బాధ భరించలేక రైవిస్ కాల్వలో ఈ నెల 24 వ తేదీన దూకి మరణించిన శ్రీమతి సరసమ్మ మృతదేహం గుడివాడ తాలూకా అరిపిరాల్ల గ్రామంవద్ద నిన్న దొరికింది.

24 వ తేదీన ఆమె [illegible] వంతెనవద్ద నుంచి కాల్వలోకి దూకినట్లు చెప్పబడుతున్నది.

సరసమ్మ శవాన్ని నిన్న మధ్యాహ్నం ఆమెభర్త శ్రీ అప్పారావు గుర్తుపట్టారు.

తన భార్య శవం కాల్వలో దొరికిందని గుడివాడ తాలూకా పోలీసుస్టేషన్‌లో ఆయన రిపోర్టు చేశారు కానీ ఇంతవరకు గుడివాడ పోలీస్ అధికారులు ఏ చర్యా తీసుకోలేదు.

తన భార్య మరణం విషయమై దర్యాప్తు జరిపి, ఆమె మరణానికి కారణమయిన పోలీస్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ అప్పారావు పోలీసు ఉన్నతాధికారులకు [illegible] పంపించారు.

ఈ విషయం ఏదో విధంగా మాఫీ చేయటానికి స్థానిక పోలీసు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

* * *

వర్షపాతం

మద్రాసు, జూన్ 30

మైసూరు, మద్రాసు రాష్ట్రాల్లో నైరుతి ఋతుపవనం బలహీనంగా వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలోని అనేక ప్రాంతాల్లోను, రాయలసీమలోను ఒక మాదిరి లేదా భారీ వర్షం పడవచ్చు. తెలంగాణాలో ఒకటి రెండు ప్రాంతాల్లో స్వల్పంగాను లేక ఒక మోస్తరుగాను వర్షం పడవచ్చు.

రాగల రెండురోజులోను ఇంతకు మించి పెద్ద మార్పేమీ వుండబోదు.

కేరళలో ఓడరేవుల అభివృద్ధి పథకం

తిరువనంతపురం, జూన్ 29

కేరళ రాష్ట్రంలోని ఆరు చిన్న ఓడరేవులను రు 113 కోట్ల ఖర్చుతో అభివృద్ధిపరచే అవకాశాలుగల నివేదికను కేరళ ప్రభుత్వానికి పోర్టెండు ఓడరేవుల నిపుణుల సంస్థ సమర్పించింది.

17 మంది సభ్యులతో ప్రధాన పక్షంగా సమితి

గుంటూరు మునిసిపల్ ఎన్నికలలో ప్రజా సమితికి ఘన విజయం

('విశాలాంధ్ర విలేకరి')

గుంటూరు, జూన్ 29

గుంటూరు పురపాలక సంఘానికి చెందిన 32 వార్డుల లోని 36 స్థానాలలోనూ కమ్యూనిస్టుపార్టీ తదితర అభ్యుదయ కాముకులతో ఏర్పడిన ప్రజా సమితి 15 స్థానాలలో ఘన విజయం సాధించింది.

మరో రెండు స్థానాలలో సమితి బలపర్చిన ఇండిపెండెంట్లు గెలుపొందటంతో 17 మంది సభ్యులతో సమితి ప్రధాన పక్షంగా రూపొందింది.

కాంగ్రెస్‌వాది శాసనసభ్యుడు శ్రీ క్రిబోలు హనుమయ్య నాయకత్వాన సిటిజన్స్ ఫ్రంట్‌కు 12 స్థానాలు వచ్చాయి. మిగిలిన ఏడుస్థానాలలోనూ ఇండిపెండెంటులు గెలుపొందారు.

మొత్తం 36 స్థానాలలోనూ ఓట్ల లెక్కింపు నేటి సాయంత్రం 6 గంటలకు పూర్తయింది.

గెలుపొందిన సమితి అభ్యర్థులలో శ్రీయుతులు కనపర్తి నాగయ్య, మల్లయలింగం, కౌన్సిల్ మాజీ ప్రతిపక్షం నాయకుడు కోట వెంకటేశ్వర్లు, శ్రీ ఎర్రబోతు వెంకటనారాయణ ప్రభృతులు వున్నారు.

21 వ వార్డులో సమితి బలపర్చిన ఇండిపెండెంటు శ్రీ ఎస్. ఎమ్ సాలార్ చేతిలో ఫ్రంట్ అభ్యర్థి శ్రీ ఎమ్ ఎ. సలాం ఓడిపోయారు.

24 వ వార్డులో ఫ్రంట్ నాయకుడు శ్రీ తిల్లా కోటేశ్వరరావు సమితి బలపర్చిన ఇండిపెండెంటు అమీర్ మహ్మద్ చేతిలో ఓడిపోయారు.

25 వ వార్డులోని జనరల్ రిజర్వుడు స్థానాలకు సమితి అభ్యర్థులు శ్రీ ముద్ది బసవరాజు, శ్రీమతి గొర్లపాటి అనసూయ గారలు నెగ్గారు.

23 వ వార్డులో ప్రముఖ ఫ్రంట్ నాయకుడు శ్రీ వెంగపూడి శ్రీరామమోహనరావు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ కొత్తమాసు వెంకటేశ్వర్లు చేతిలో ఓడిపోయారు.

రిజర్వు నిధుల పెరుగుదల

రిజర్వు బ్యాంక్ గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా వెల్లడి

బొంబాయి, జూన్ 29

చాలా సంవత్సరాల తరువాత తొలిసారిగా మన రిజర్వు నిధులు రు 3 నుండి 9 కోట్లకు పెరుగుతున్నాయని నేడు ఇక్కడ ఒక సభలో రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా అన్నారు.

మారకపు నిల్వలు పటిష్టంగా వున్నాయి. [illegible] మార్చి నెలనుండి పెరిగి ఏప్రిల్ [illegible] నిల్వలు పెరుగుతున్నాయి కాని దీర్ఘకాలికంగా [illegible] లేదన్నారు.

అమ్మకాలను విదేశాలలో అభివృద్ధి చేసేందుకు [illegible] వచ్చే జూలై ఒక [illegible] నుండి [illegible] 20 శాతం పెంచుతామని ఆయన తెలిపారు.

విదేశాలలో భారతీయుల పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ [illegible] డబ్బును తెచ్చుకొని ఇక్కడ పెట్టుబడులు పెట్టాలి. [illegible] వారిని ఆదరించాలనే [illegible] అని ఆయన చెప్పారు.

జాతి అవసరాల కనుగుణంగా సమాజం పొదుపు నిల్వలు పెరుగుతున్నాయని అన్నారు. [illegible] ద్రవ్యోల్బణం [illegible] వల్ల పుంజుకుందని ఆయన అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ ఢిల్లీ పయనం

ఆర్థిక కమిషన్‌తో సంభాషణలకు

తిరువనంతపురం, జూన్ 30

జూలై 2 న ఆర్థిక కమిషన్‌తో చర్చలు జరిపే నిమిత్తం కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు ఢిల్లీ వెళ్లారు.

1969-70 లో తక్షణ అవసరాలను ఎదుర్కొనేందుకు కమిషన్ తాత్కాలిక నివేదికను తయారు చేసే విషయమై తాము చర్చలు జరుపుతామని ఆయన విమానాశ్రయంలో విలేకరులతో చెప్పారు.

ఆర్థికమంత్రి శ్రీ ఎ కె. కుంజూ, ప్రధాన కార్యదర్శి ఇతర అధికారులు నంబూద్రిపాద్‌తో వెళ్ళారు.

ఈ విషయంలో ప్రత్యేక వైఖరి ఏమీ లేదని, ఆదాయం, వ్యయం అంచనాను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందని, దాని ఆధారంగా చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ఆర్థిక వనరుల పంపిణీ కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ప్రతిపాదనలు చేసిందన్నారు.

కేంద్రం సరఫరా చేసే బియ్యంపై తొలగించిన సబ్సిడీని తిరిగి ఇవ్వాలన్న అంశాన్ని కూడా ఇష్టాగోష్టి చర్చలు వస్తుందని తమ ఆశయ అంశాలలో ఇదికూడా వుందని చెప్పారు.

శ్రీ నంబూద్రిపాద్ జూలై 5 న కలకత్తా మీదుగా తిరిగి వస్తారు.

కాంగ్రెస్‌పాలన స్వస్తికి జాతీయశక్తుల ఐక్యత

పి. యస్. పి. జాతీయ కార్యవర్గం విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 30

కాంగ్రెస్ పాలనను అంతమొందించి అభ్యుదయకరమైన సుస్థిర ప్రభుత్వ స్థాపనకు సకల జాతీయవాద, సోషలిస్టుశక్తులు ఐక్యంకావాలని ఇక్కడ సమావేశంలో వున్న ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

ఒక సంస్థగా కాంగ్రెస్‌గాని, పరస్పర విరుద్ధ సైద్ధాంతిక అభిప్రాయాలుగల పార్టీల ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వాలుగాని ప్రజల ఆశలను నెరవేర్చలేవని ఆ ప్రకటన తెలిపింది.

ప్రస్తుత పరిస్థితిని పరిశీలించితే కాంగ్రెస్ స్థానే అధికారాన్ని చేపట్టగల ఒకే ఒకపార్టీ ఏదీలేదు. మిశ్రమ ప్రభుత్వాల వైఫల్యాలు అస్థిరతను, ప్రజలలో అసంతృప్తికి దారి తీసాయి. ఇకపైనట ఐక్య సంఘటనలు కేవలం కాంగ్రెస్ వ్యతిరేకతతోగాక భావసారూప్యతగల పార్టీలతోనే వుండాలని ఆ ప్రకటన తెలిపింది.

కమ్యూనిస్టు పార్టీలపట్ల గతంలోవున్న వైఖరిని [illegible] కమ్యూనిస్టు [illegible] పి. యస్. పి. కమ్యూనిస్టు పార్టీలను ఇంకా వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రజాతంత్ర కమ్యూనిస్టు ఉద్యమంలో వస్తున్న మార్పులను పార్టీ స్వాగతించిందని, ఈమార్పుల [illegible] గురించి, వాటితో పోటీ పడవలసింది కమ్యూనిస్టు పార్టీలు కోరుతున్నదని, ఆ ప్రకటనలో వుంది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

కాంగ్రెసును అధికారం నుండి తొలగించడం అత్యంత ప్రధానమైనదే అవసరమైనదే కాంగ్రెసునాడు సోషలిజం, [illegible] కట్టుబడి నిలబడలేదు దానితో సమైక్య ప్రాధాన్యత [illegible].

ఈ ధ్యేయాన్ని సాధించేందుకు ఎన్నికలు సహాయపడతాయి.

అటువంటి సన్నాహాలు [illegible] అధిగమించి, [illegible] కొరకు వుండాలని. [illegible] ఆమోదించడం [illegible] ప్రభుత్వాలు [illegible] యివ్వాలని ఆ దశించింది.

సూరత్‌లో బంజర్ ఆక్రమణ ఉద్యమం

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రభృతుల అరెస్టు

సూరత్, జూన్ 21

సూరత్ సమీపంలో బడటక్ సలేల్ గ్రామంలో ప్రభుత్వ బంజర్ భూమిలో వ్యవసాయం చెయ్యడానికి ప్రయత్నించిన, సూరత్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి [illegible]తో సహా 7 గురు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నిన్న అరెస్టు చేయబడ్డారు.

ప్రభుత్వ బంజర్ భూములను సాగు చేయడానికి సూరత్ జిల్లా కిసాన్‌సభ ఉద్యమం ప్రారంభించిన విషయం పాఠకులెరిగినదే.

అటవీ శాఖ క్రింద వున్న అనేక వందల ఎకరాల బంజరు భూముల [illegible] ఆదివాసులు, [illegible] పత్రాలు వెళాయి.

భారత ప్రతినిధివర్గం లెనిన్‌గ్రాడ్ యాత్ర

న్యూఢిల్లీ జూన్ 29

సోవియట్‌లో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈ రోజు లెనిన్‌గ్రాడ్ చేరుకుంది. మాస్కో నుండివచ్చిన ఈ ప్రతినిధివర్గం యిక్కడ రెండు రోజులపాటు పర్యటిస్తుంది.

లెనిన్‌గ్రాడ్ వాసులు యీ ప్రతినిధివర్గానికి ఘనస్వాగతం యిచ్చారని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

ఈ ప్రతినిధివర్గానికి లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నాయకత్వం వహిస్తున్న విషయం పాఠకులెరిగినదే. లెనిన్‌గ్రాడ్ [illegible], యు. ఎస్. యస్. ఆర్. సుప్రీమ్ సోవియట్ సభ్యులు, రష్యన్ [illegible] ప్రతినిధివర్గానికి [illegible] స్టేషన్లో స్వాగతం చెప్పారు. భారతీయ జాతీయ [illegible] సోవియట్ యూనియన్, రష్యన్ [illegible] జాతీయ పతాకాలతో స్టేషన్ను అందంగా అలంకరించారు.

బ్రిటిష్ రైల్వేలలో సమ్మె వ్యాప్తి

లండన్, జూన్ 29

బ్రిటిష్ రైల్వేల సిబ్బంది [illegible] "[illegible]" [illegible] రైల్వే [illegible] పూర్తిగా సమ్మెలోకి [illegible].

ధరలు పెరిగినందువల్ల ఎక్కువ వేతనాలు డిమాండ్‌చేస్తూ ఈ ఆందోళన ప్రారంభమైంది.

బొగ్గు ధర టన్నుకు రు. 2 ల హెచ్చింపు

పరిశ్రమవాదులతో ప్రభుత్వ ఒప్పందం

న్యూఢిల్లీ జూన్ 29

ఉక్కు ఫ్యాక్టరీలకు రైల్వేలకు సరఫరాచేసే బొగ్గుధర నిర్ణయంపై నేడు ప్రభుత్వం, గనుల యజమానులు ఒక ఒప్పందానికి వచ్చారు.

ఎన్నికచేసిన 'ఎ' గ్రేడు [illegible] బొగ్గు టన్నుకు రెండు రూపాయలు పెంపు [illegible] ప్రభుత్వం [illegible] బెంగాల్ [illegible] హెచ్చింపు [illegible].

[illegible] టన్ను ఒక [illegible] అమోదించింది.

[illegible] ప్రాంతాలలో [illegible] ద్వారా [illegible].

[illegible] గనుల యజమానుల సంఘంతో

(మిగతా 4 వ పేజీలో)

విషమిస్తున్న జాతీయ ఆర్థిక విధానం

న్యూఢిల్లీలో ప్రారంభం అయిన భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 29

పంట బాగా పండినదనీ, ఆర్థిక తిరోగమనాన్ని తొలగిస్తున్నామని ఎన్నిచెప్పినా జాతీయ ఆర్థికవ్యవస్థ ఇంకా స్తంభించి వున్నదనీ విషమిస్తున్న దేశ పరిస్థితిని బాగు పరచడానికి సమూలమైన నిర్మాణ మార్పులు అవసరమని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలో కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యన్. కె. కృష్ణన్ నివేదికను ప్రవేశ పెడుతూ స్పష్టంచేశారు.

ఆరు మాసాల క్రితం జరిగిన పాట్నా మహాసభ నాటినుండి దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితిని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం నేడు అసంపూర్తిగా సమీక్షించింది.

నేటికి ప్రారంభం అయిన కార్యవర్గ సమావేశం నాలుగురోజులపాటు జరుగుతుంది.

పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశాలలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టు [illegible]

(మిగతా 3 వ పేజీలో)


స్త్రీ ప్రేమలో స్వార్థం వుందా? త్యాగం వుందా?
శ్రీ మహావిజయా పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్
చిన్నారి పాపలు
స్క్రీన్‌ప్లే-డైరెక్షన్: సావిత్రి
కథ-నిర్వహణ: వి. సరోజిని
VIJAYA

విశాలాంధ్ర

1968, జూలై 1 సోమవారం

దివాళాకోరు విధానాలకు ప్రతిబింబం డ్రైనేజిసెస్సుబిల్లు

రైతు చెల్లించే నీటిపన్ను సాగుబడి నీటి సరఫరాకేకాదు. మురుగునీటివల్ల చేలుమునిగి పోకుండా తగుపారుదల సదుపాయాలు కల్గించడానికి కూడా అయి ఉన్నది. నవాబు పరిపాలనా కాలమంతా ఇదే సూత్రం-అదిఎంత లోపభూయిష్టంగాను, పరిమితంగాను అయినప్పటికీ - అమలు జరిగింది. మురుగునీటి పారుదల పథకాలకంటూ సెస్సు విధింపు జరుగలేదు

ఇదివరకు ఎన్నడూలేని ఈ పద్ధతిని ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు జేయవలసి వచ్చింది? ప్రభుత్వంవద్ద డబ్బులేదు అన్నది సమాధానం. ప్రజోపయోగమైన ఏ కార్యక్రమానికైనా నేడు ప్రభుత్వం చెప్పే సమాధానం అదే. కనుక అందులో కొత్తవాదన ఏమీలేదు. వింతాలేదు.

ఈ డ్రైనేజి బిల్లుపై శాసనసభలో ప్రతిపక్షాల సభ్యులు లేవనెత్తిన ఏ ఒక ప్రశ్నకు ప్రభుత్వపక్షం సమాధానం చెప్పలేకపోయింది. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం వరద నివారణ పథకాలకు రు 20 కోట్లు ఖర్చుపెట్టింది. ఆఫలితాన్ని 60 లక్షల ఎకరాలు పొందాయి. అందులో ఆంధ్రప్రదేశ్ వాటాకు లభించినది ఎంత? ఎన్నిలక్షల ఎకరాలకు? ఈ ప్రశ్నకు ప్రభుత్వం నుండి సమాధానం లేదు.

మిశ్రా కమిటీ సిఫారసులకు న్యాయంగా కేంద్ర ప్రభుత్వమే డబ్బు యివ్వాలి. కాని కేంద్రంనుండి డబ్బు రాబట్టే శక్తి సామర్థ్యాలు లేక మన రాష్ట్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ ఇంతవరకులేని ఈ అపూర్వ పద్ధతికి దిగింది.

రైతులకు ఉపయోగం కనుక డ్రైనేజిసెస్సు విధిస్తున్నామని అందుకు రైతాంగం ఆమోదం తెలుపుతూనే ఉందని ముఖ్య మంత్రి నీటి పారుదల శాఖా మంత్రి వాదిస్తున్నారు.

ఉపయోగపడే ప్రాంతాల రైతులమీదనేగాక మురుగు నీటి సమస్యతో నిమిత్తంలేని ప్రాంతాల రైతులమీదకూడ ఈబిల్లు సెస్సు విధించుతూంది. ఇందులో ఉన్న న్యాయమేమిటి? అంటే అందుకు సరైన సమాధానంలేదు. రైతాంగమంతా ఈ సెస్సు ఆమోదించుతూనే ఉన్నారని మంత్రివర్యులు చెప్పేమాట నిజమే అయితే ప్రజాభిప్రాయానికి బిల్లును పంపించవలసిందని ప్రతిపక్షాలు పెట్టిన సవరణకు తిరస్కృతి ఎందుకు? విజయవాడలో జరిపిన డ్రైనేజిసెస్సు మహాసభ ఈ బిల్లుకు ఆమోదముద్ర వేసిందని మంత్రులు అంటున్నారు. విజయవాడ సభలో ప్రభుత్వ పక్షంలోని వారే కొందరు అసమ్మతిగా వాకౌటు చేశారు. పంచాయతీ సమితుల ప్రతినిధులకు ఆహ్వానం పంపలేదు ఇది అధికార పక్షం వారి ప్రదర్శనే తప్ప ఇతర రాజకీయ పక్షాలకు, ప్రజా సంఘాలకు ప్రమేయం లేదు.

కాగా అసలు సమస్య ఈ డ్రైనేజి సెస్సుభారాన్ని కిట్టుబాటు కాని కమతాలపై విధించకుండా వృద్ధి క్రమానుగతంగా విధించాలన్న సూచనకు, లేదా రుణంగా వసూలుచేసి ఆ తరువాత చెల్లించాలనిచేసిన సూచనకు కూడా ప్రభుత్వం ఏమీ సమాధానం యివ్వలేదు.

వ్యవసాయ సరకుల ధరలు పెరిగి గ్రామీణ సంపద పెరిగిందనీ అందుచేత వివిధ రూపాలలో ఈ సంపదను అభివృద్ధి ప్రణాళికలకు రాబట్టాలని కేంద్ర మంత్రులు ప్రణాళికా సంఘ బాధ్యులు ఉపన్యాసాలు చెబుతారు. గ్రామీణ సంపద నూటికి 10 మందిగా ఉన్న పై వర్గాల చేతుల్లోనే కేంద్రీకరించబడి ఉంది మరి అటువంటి వారిమీద అదనపు భారంమోపి వృద్ధి క్రమానుగతంగా వారిపై ఇటువంటి సెస్సులు విధించడానికి ప్రభుత్వం ఎందుకు సంసిద్ధం కాదు? పోనీ డిబెంచర్లు తదితర రూపాలలో రుణాలను ఎందుకు స్వీకరించదు?

బ్రహ్మ రహస్యమంతా ఇక్కడేవుంది. ఈ వర్గాల చేతుల్లో పోగుపడిన సంపదను ముట్టుకోడానికి ఈ ప్రభుత్వంలో కూచున్న వారు ఒక్కనాటికీ సంసిద్ధంకారు.

ప్రత్యామ్నాయ ఆర్థిక వనరుల సేకరణలో విప్లవాత్మకమైన ఏ ఒక మార్గమూ అనుసరించే ధైర్యమూలేదు, అభిమతం అంతకంటేలేదు.

నీటితీరువాను వసూలుచేసిన ప్రభుత్వమే మురుగునీటి పారుదల కల్గించాలని అందుకు వేరే సెస్సు విధింపు అశాస్త్రీయమూ, న్యాయ విరుద్ధమూ అనీ, అందుచే ఈ బిల్లు ప్రాథమిక హక్కులకు భంగకరమని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ రాజేశ్వరరావు తమ ప్రసంగంలో అన్నారు. రాజ్యాంగంలో చెప్పిన ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణ బాధ్యతను ఈ ప్రభుత్వం ఎన్నడో వదులుకుంది. అందుకే వారిపై ఆర్థిక భారాన్ని, అభివృద్ధి ప్రణాళికల భారాన్ని అదేపనిగా మోపుతోంది. ఈ బిల్లు ప్రభుత్వం ఇంతకాలంగా అనుసరించిన ప్రజావ్యతిరేక, దివాళాకోరు ఆర్థిక విధానాలకు ప్రతిబింబం ఈ విషయాన్ని మాత్రం శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆయన సహచరులు ఆంధ్ర రైతాంగం నుండి దాచుకోలేరు.

దివాళాకోరు పిడివాద సిద్ధాంత, రాజకీయ విధానాలే మార్క్సిస్టుపార్టీ చీలికకు కారణం

శ్రీ

నీలం రాజశేఖరరెడ్డి

(ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ప్రధాన కార్యదర్శి)

మార్క్సిస్టు పార్టీలో వచ్చిన చీలిక చివరకు రచ్చకెక్కింది. పార్టీసభ్యులలోనూ, కార్యకర్తలలోనూ సగం మంది నిరుత్సాహపడి రాజకీయాలే వదలి వేస్తారని, మిగిలిన సగంలో సగంమంది తిరుగుబాటుదార్లతో పోగలరని సుందరయ్యగారన్న స్థితి కలిగివచ్చింది ఆయన అంచనా మేరకు ఇప్పుడు వున్నవారిలో నాల్గవ వంతు మాత్రమే మిగులుతారు. ఇదే నిష్పక్షపాత మయినా, కాకపోయినా ఈ చీలిక వాతావరణమైనదనీ, పార్టీ బలాన్ని చాలాపడదించడమేకాక, నాయకత్వపు నిష్పత్తే అయోమయంలోపడవేస్తున్నదనేది సత్యం. చీలిక మార్క్సిస్టు పార్టీదే అయినా కమ్యూనిస్టులు దీనిని ఉపేక్ష వహించలేరు. ఈ చీలికకు కారణాలు పరిశీలించి అర్థం చేసుకోవడం అవసరం.

నాలుగు సంవత్సరాలక్రితమే ఎంతో వాగాడంబరంతో జనించిన ఈ పార్టీ, దాని రాతల్లోనూ, మాటల్లోనూ, ఎంతో గుడ్డి ఆత్మవిశ్వాసం ప్రదర్శించిన పార్టీ, ఇంత త్వరగా ఇంత దుస్థితికి ఎందుకు వచ్చింది? ఈ చీలిక యాదృచ్ఛికం కాదు. ఈ చీలికకు నాగిరెడ్డి ప్రభృతుల క్రమశిక్షణారాహిత్యం కాని, శ్రీ సుందరయ్య నిరంకుశత్వం కాని కారణం కాదు. ఈ చీలికకు కారణం కేవలం వ్యక్తుల ప్రవర్తనలో చూడ ప్రయత్నిస్తే, యథార్థాన్ని గుర్తించలేము.

నేటి చీలికకు బీజం

ఈ చీలికకు బీజం 1964నాటి చీలికలోనే ఉన్నది. ఆ చీలికకు దారితీసిన పిడివాద సిద్ధాంత అవగాహనలోనే ఉన్నది. ఆనాడు పార్టీని చీల్చడానికి నేటి మార్క్సిస్టుపార్టీ నాయకులు అనుసరించిన పద్ధతులలోనే ఉన్నది. ఈనాడు వారి పార్టీ వివాదం చూస్తే, వారి ఆరోపణ, ప్రత్యారోపణలు వింటే, 1964 చరిత్ర పునరావృతం అయినట్టు కనిపిస్తుంది ఒక్కటేతేడా? ఆనాడు ఐక్య పార్టీని గురించి మార్క్సిస్టులు అన్నట్లు మోసపూరిత విషప్రచారం, దెబ్బతీసే వాళ్ళు.

కమ్యూనిస్టుపార్టీని చీల్చాలని, పోటీ పార్టీ పెట్టాలని నిర్ణయం 1962 లో జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీని, డాంగే మొదలైన వారిని రివిజనిస్టులుగా పేర్కొంటూ దూషణ ప్రారంభించడంతో ఆనాటి చీలికవాదులు వాదనలు ప్రారంభించారు. కమ్యూనిస్టుపార్టీని చీల్చడం విప్లవకర్తవ్యం అని మావో బోధించాడు. అదే మన కర్తవ్యం అన్నారు మన పిడివాదులు. అందుకోసం ఒక పథకం ప్రకారం కృషి చేశారు. పార్టీమీద విశ్వాసం సడలించడానికి, పార్టీని డాంగే ముఠా, మెజారిటీ మెన్షివిక్కులుగా చిత్రించారు. తామే నిజమైన కమ్యూనిస్టులమని లెనిన్ వారసులమని, అసలైన విప్లవకారులమని తమకు తామే సర్టిఫికెట్ యిచ్చుకున్నారు. మెజారిటీవర్గం మాట ఖాతరు చేయనక్కరలేదన్నారు. పార్టీ నిర్మాణసూత్రాలు ఎగిరిపోయాయి. పార్టీ రెండు భాగాల ఐక్యసంఘటనవలెనే పనిచేయాలని కోరారు. పార్టీలో అంతరంగ పార్టీగా పనిచేయడం ప్రారంభించారు. పరోక్షంగా పత్రికలు పెట్టారు. బహిరంగంగా తమ లైను ప్రచారం చేసుకొనే స్వేచ్ఛ కావాలన్నారు.

సోవియట్ వ్యతిరేక విషం

పార్టీసభ్యులలో సోవియట్ వ్యతిరేక విషం నూరిపోశారు. సోవియట్ నాయకులేకాదు. పార్టీ మేరాడు ఎవరూ సుఖం మరిగి విప్లవం విదర్శించారని దూషించారు. మావో పిడివాద సిద్ధాంతాలను సరళైన విప్లవ సిద్ధాంతంగా ప్రచారం చేశారు. మావోతోగానీ, చైనాతోగాని భేదించేవారు కమ్యూనిస్టులే కారన్నారు. విప్లవానికి విముక్తి ద్వారానికి ఉందన్నారు. అదేంటికి డాంగేయులే లేకుంటే తాము అర్జంటు విప్లవం తెస్తామన్నారు. డాంగే ముఠా పార్లమెంటరీ విధానానికి దాసులని, తాము సాయుధ విప్లవానికి తక్కువ ఏదీ అంగీకరించమని చెప్పారు

ఈ విచ్ఛిన్నకర విధానం, విప్లవ వాగాడంబరం తాత్కాలికంగా కొంత పనిచేసింది కొందరుసభ్యులు కార్యకర్తలూ ఈ ప్రచారానికి లోనయ్యారు.

చీలికవల్ల జరిగిన ఘోరాపచారం

ఈ చీలిక, మన దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమాలకు చేసిన అపచారం అపారం. భారత రాజకీయ పరిస్థితులు అయోమయంగా వున్న ఈ తరుణంలో కమ్యూనిస్టుపార్టీని చీల్చడంద్వారా కాంగ్రెసుకు ప్రాణం పోశారు. అభివృద్ధి వ్యతిరేకశక్తులకు ప్రోత్సాహం ఇచ్చారు. వీరు చేసిన ఈ ద్రోహాన్ని చరిత్ర క్షమించదు.

ఈ ద్రోహాన్ని రివిజనిజంమీద విజయంగా చిత్రించారు.

మార్క్సిస్టుపార్టీ ఏర్పడిన తరువాత వారి సిద్ధాంతాలకూ రాజకీయ విధానానికి పరీక్షవచ్చింది. అంతర్జాతీయ పరిస్థితులకుగాని, దేశంలోని పరిస్థితులకుగాని అనుగుణంగాలేని ఈ విధానాలు ఇబ్బందులు ఎదుర్కొనడం ప్రారంభించాయి. వాస్తవాలకు భిన్నమైన విధానాలకు పట్టే గతి వాటికి పట్టింది. అర్జంటు విప్లవం కోసం గంటలు వెయ్యలేదు. ఎన్నికలలో పాల్గొనక తప్పలేదు. 1967 లో ఐక్యసంఘటనను బెంగాల్లో తిరస్కరించినా ఇపుడు మధ్యంతర ఎన్నికలలో అంగీకరించక తప్పలేదు మంత్రివర్గాల్లో చేరక తప్పలేదు విప్లవం కాకపోగా తాము నడిపిన పోరాటాలూ కూడా చెప్పుకోతగ్గవిలేవు.

తప్పుల తడక అంతర్జాతీయ సిద్ధాంతం

అంతర్జాతీయంగా కూడా తాము పట్టిన సిద్ధాంత కొమ్ము పడిపోతున్నది. మావో సిద్ధాంతాలను కొద్దిగానయినా ఆదిలో అంగీకరించిన జపాన్, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నామ్ వగైరా కమ్యూనిస్టు పార్టీలు తమ దారులు మార్చుకొన్నాయి. మావో సిద్ధాంతాన్ని విశ్వసించి, ఆదరించిన ఇండొనేషియన్ కమ్యూనిస్టు పార్టీ అపారనష్టాలకు గురైంది. చైనాలోనే మావో సిద్ధాంతాలకు చుక్కెదురై పార్టీలో మెజారిటీ కోల్పోయి సైన్యపు బలంమీద రెడ్‌గార్డుల అల్లరిమీదా ఆధారపడి జీవిస్తున్నది. వియత్నామ్ పోరాటం విషయంలో మావో నాయకత్వం తీసుకున్న వైఖరి, ఈ సిద్ధాంతపు నిజస్వరూపం బయటపెట్టింది. వారిని సామ్రాజ్యవాదంతో కాగితం, యుద్ధం, రేడియో యుద్ధ వరకేకాని, క్రియాత్మకంగాదని తెలిపోయింది. మావోయిజానికి మార్క్సిజానికి పొత్తులేదని రోజు రోజు రుజువవుతూ వచ్చింది.

పత్రికలద్వారా, అంతకంటే ఎక్కువగా జనరల్ బాడీ సమావేశాలలోనూ ఈ పార్టీ నాయకులు సోవియట్ వ్యతిరేక ప్రచారం విశృంఖలంగా సాగించారు. చైనా పత్రికలు రాసే సోవియట్ వ్యతిరేక ప్రచారాన్నంతా అనువదించి వ్యాపింపచేశారు. ఈ అనైతిక అసత్య ప్రచారం ఈనాడు తమకే ఎదురుతిరిగింది. వారి కార్యకర్తలలో సోవియట్ వ్యతిరేకత, వారనుకునే మార్క్సిజానికి గిరాటాయి అయింది. మావోయిజమే మార్క్సిజంగా ప్రచురించిన తర్వాత ఇది నిజమే కదా?

విప్లవ కాముల కుండపగిలిన స్థితి. నిజాయితీ మార్క్సిస్టుపార్టీ నాయకులు అయితే, తమ సిద్ధాంతాలను, రాజకీయ విధానాన్ని, 1962 నుండి అనుసరించిన పద్ధతులను మొత్తంగా పునఃపరిశీలన చేసుకొనేవారు. అలా చేస్తే తాము చేసిన ద్రోహాన్ని అంగీకరించవలసివచ్చేది, తాము కల్గించిన అనర్థాన్ని గుర్తించవలసివచ్చేది కాని అలా చేయడం కావలసిన నైతిక ధైర్యం లేదు. కాబట్టే అసలు లగువును కట్టిపెట్టి, పైపై వివరణలు చేయ ప్రారంభించారు.

సిద్ధాంతం మావో పిడివాదం; ఆచరణ మాత్రం లౌకికం

ఫలితంగా పరస్పర విరుద్ధమైన వాటిని సమన్వయం చెయ్యవలసి వచ్చింది. స్వల్ప సవరణలతో సిద్ధాంతం మావోగారి పిడివాదమే. ఆచరణ మాత్రం లౌకికం, తమ సిద్ధాంత అవగాహనను పునఃపరిశీలన చెయ్యడానికి బదులు, పశ్చాత్తాపం లేకుండా, ఆచరణలో సద్దుబాటు చేసుకుంటున్నారు.

ఇది పచ్చి అవకాశవాదం అనేసంగతి వారిని బాధపెట్టకపోయినా, ఇంతలో అంతర్యుద్ధం బైట పడక తప్పదుకదా? ఈ పెద్దదే ప్యాంగ్ చీలికగా బైటపడింది. తాము నెత్తిన పెట్టుకున్న పిడివాదమే నేడు పెను భూతాలయి, దుస్సాహసిక ఆచరణగా డిమాండు చేస్తున్నది. తాము గతంలో చేసిన ప్రచారం విప్లవ వాగ్దానాలు బెడిసికొట్టి నవ్వుల పాలవుతున్నారు. తాము న్యాయంతో చేసిన మావో వ్యక్తి పూజ తమకే పెనుభూతం అయ్యింది తాము చేసిన చీలిక సిద్ధాంతం తమ పార్టీని బలికోరుతున్నది దీనికి మార్క్సిస్టుపార్టీ వారి సమాధానంలేదు. 1964 లో చీలిక విప్లవ చర్య. ఈనాడు చీలిక విచ్ఛిన్నకరం అంటే ఎవ్వరిని నమ్మించగలరు?

మార్క్సిస్టుపార్టీ నాయకులు ఈ చీలిక నుండి కూడా ఏమీ నేర్చుకుంటున్నట్లు లేదు. తమ తిరుగుబాటుదార్ల దాడినుండి తప్పుకొనుటకు, కమ్యూనిస్టుపార్టీమీద మరింత ఎక్కువగా బురద జల్లడమే మార్గం అనుకున్నారు. కమ్యూనిస్టుపార్టీని ఎంత ఎక్కువగా దూషిస్తే అంత ఎక్కువగా తమ విప్లవకర నిజాయితీ రుజువుచేసుకోవచ్చునని అనుకున్నారు.

తప్పులు దిద్దుకొనే బదులు కమ్యూనిస్టుపార్టీపై అభాండాలు

అందుచేతనే ఈమధ్య కమ్యూనిస్టు పార్టీమీద, నాయకులమీద అభాండాలు వెయ్యడం ఎక్కువ చేశారు. కేరళలో తాము చేసిన రాజ్యాంగ పాలన పేచీలకు కారణం ఇదే. తమ పార్టీకి పట్టిన ఈ దుస్థితికి తమ సిద్ధాంత, రాజకీయ దివాళాకోరు విధానాలే కారణం అని అంగీకరించడానికి బదులు, అతివాద పెడ ధోరణిలో పోరాడుతున్నట్లు చిత్రిస్తున్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో అతివాద పెడధోరణి ఉనికిని కూడా తాము అంగీకరించడానికి సంసిద్ధంగాలేరు. అతివాదం ఎంతటిది అయితే అంత విప్లవకరమైన మార్క్సిజంగా భావించిన రోజులు రావచ్చులేదా? అతివాద పెడధోరణుల మూలం తాము ప్రచారం చేసిన సిద్ధాంత రాజకీయ విధానంలో ఉన్నదని గుర్తించనంతకాలం అతివాద పెడధోరణులను ఎదుర్కోవడం సాధ్యమా?

మార్క్సిస్టుపార్టీలో వందలాది కార్యకర్తలూ, సభ్యులూ నిజాయితీపరులు ఉన్నారు. వారు అనుభవాలనుంచి గుణపాఠాలు నేర్చుకొని మార్క్సిస్టు కార్మిక వర్గ సిద్ధాంతాన్ని, శ్రామిక వర్గ అంతర్జాతీయత్వ సిద్ధాంతానికి ఉన్న ప్రాధాన్యం అనుసరించి వారు పునరాలోచన చేయాలి. కమ్యూనిస్టు ఉద్యమంలో పెడ ధోరణులను వదిలి పురోగమించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కమ్యూనిస్టు ఉద్యమంలో పెడ ధోరణులు ఎంతోకాలం వుండవు. నాటివరకు తాత్కాలిక నష్టాలు జరిగినప్పటికీ, పెడ ధోరణులు తిరస్కరించబడతాయి. అంతిమంగా మార్క్సిజం, లెనినిజం ప్రాతిపదికనే ఉద్యమాన్ని సమైక్యం చేసి పురోగమిస్తాయి.

సింగరేణి గనులు:

కార్యదర్శివర్గ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సంలో ఉన్నవి. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో ఇవి ప్రధాన పాత్ర వహించేవి 1967-68 నాటికి బొగ్గు ఉత్పత్తులను 50 లక్షల టన్నులకు పెంచే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను సహాయం చేస్తానని మాట ఇచ్చి 16 కోట్లు మాత్రమే ఇచ్చి మిగిలిన నాలుగు కోట్లకు రెండు సంవత్సరాలనుండి ఎగనామం పెడుతున్నది.

బొగ్గు పరిశ్రమపై కంట్రోలు రద్దుఅయిన పిదప, ప్రభుత్వ రంగంలోని సింగరేణి బొగ్గు గనులవంటి వాటియొక్క అమ్మకాలను అభివృద్ధి చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

బొగ్గు విడుదలకు చర్యలు శూన్యం

అయితే కేంద్ర ప్రభుత్వం బొగ్గు కొనుగోలుకు సహాయపడదే ఉంటేకూడా సింగరేణి బొగ్గుయొక్క రవాణా విషయంలో ఏమీ చేయుటలేదు పైగా దక్షిణ రైల్వే వారు బెంగాల్‌నుండి బీహార్ గనులనుండి ఓడలద్వారా బొగ్గును తెప్పించుకుంటున్నారు.

అదే విధంగా మదరాసు బేసిన్ బ్రిడ్జి వద్దనున్న థర్మల్ విద్యుత్ పరిశ్రమలు సింగరేణి బొగ్గును వినియోగించడంలేదు

లో టెంపరేచర్ కార్బొనైజేషన్ ఫ్యాక్టరీ బొగ్గుపై ఆధారపడే ఎరువుల పరిశ్రమ వంటి ప్రాజెక్టులను ఏర్పరచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేపట్టబడటంలేదు. అట్టి ప్రాజెక్టులు ఏర్పడి ఉన్నట్లయితే సింగరేణి బొగ్గుగనుల బొగ్గును అవి వినియోగించుకునేవి.

భారత ఎరువుల సంస్థ బొగ్గు ఆధారంగా నిర్మించబడే ఎరువులకు ప్రాధాన్యత ఇస్తూ వుంటే అశోకమెహతా నాయకత్వాన రసాయనాల మంత్రిత్వశాఖవారు, అమెరికా గుత్తాధిపత్య సహాయ ఆధారంగా చేసుకున్న ఎరువుల పరిశ్రమలకొరకు పట్టుబడుతున్నారు అని సమితి తీర్మానం విమర్శించింది.

బొగ్గు అమ్మకాలను అభివృద్ధి పరచడానికి, బొగ్గు ఆధారంగా పరిశ్రమలను ఏర్పరచడానికి తిరస్కరించటము, కార్మికులను రిట్రెంచ్ చేస్తామని బెదిరించటం క్షమార్హమైన నేరమని తీర్మానం తెలిపింది.

కార్మికులు చూపే ఆదర్శం

కేంద్ర ప్రభుత్వానికి వెంచ పెట్టుగా కార్మికులు తమ ప్రావిడెంటు ఫండు నుండి 2 కోట్ల రూపాయలను అప్పుగా ఇస్తామని ప్రకటించారు. రిట్రెంచ్‌మెంటును, పని దినాలలో కోతను తప్పించేందుకు వారు ఈ త్యాగాన్ని సూచించారు.

అనేక పరిశ్రమల కొరత ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సింగరేణి బొగ్గుగనులు అంత్య దశను రాష్ట్ర ప్రజలు సహించరని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నది.

బొగ్గు ఆంధ్రప్రదేశ్ యొక్క నల్లబంగారం వంటిదని, మన ఆర్థిక వ్యవస్థకు మరింత సంపదను పొందడానికి, మన ప్రజలకు ఉద్యోగావకాశాలను ఇవ్వటానికి ఈ బొగ్గును పూర్తిగా వినియోగించుకోవాలని కోరుతూంది.

గనుల రుణాలపై కేంద్రం విధిస్తున్న 1 కోటి 30 లక్షల రూపాయల వడ్డీకి 3 సంవత్సరాలపాటు పొడిగింపును కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలనీ, దక్షిణ భారతదేశంలోని రైల్వేలు, విద్యుత్ కర్మాగారాలు సింగరేణి బొగ్గును వినియోగించేటట్లు చూడాలని కేంద్రం ఇంతకుముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని కంపెనీకి 4 కోట్ల రూపాయల ధనాన్ని ఇవ్వవేయాలనీ, కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నది.

మన బొగ్గు పరిశ్రమను రక్షించుకొనే నిమిత్తం కేంద్రంతో తీవ్రపోరాటం జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి గనుల నుండి రాయల్టీగా పొందుతున్న 60 లక్షల రూపాయలను రద్దుచెయ్యగాని బొగ్గు ఆధారంగా నడిచే పరిశ్రమ నిర్మాణానికి ఆ ధనాన్ని వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

రిట్రెంచ్‌మెంట్ బెదిరింపుకు వ్యతిరేకంగాను, తమ జీవన పరిస్థితులను మెరుగు పరచుకొనేందుకు, ప్రావిడెంటు ఫండునుండి అప్పునుఇవ్వటానికిసిద్ధపడటంతో ఇన్నివిధాలుగా ఇంతటి క్రియాపూర్వకమైనటువంటిపోరాటమనీ, ఇది ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను సంరక్షించి అభివృద్ధిపరిచేందుకు జరుగుతున్నపోరాటమనీ అన్నిప్రజాస్వామ్యపక్షాలూ, ప్రజానీకం కష్టాలు విస్మరించకుండా న్యాయపూరితమైన వారి ఆకాంక్షను బలపరచాలని కమ్యూనిస్టుపార్టీ ఉద్బోధించింది.

ప్రధానసమస్యల పరిష్కారంలో కార్పొరేషన్ జాప్యం

హైదరాబాద్ శాఖ సర్వసభ్య సమావేశంలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు మగ్దూం విమర్శ

హైదరాబాద్, జూన్ 30

వేతనాల పునర్వ్యవస్థీకరణ కరువుభత్యం వంటి ప్రధాన సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుటలో ఎ. పి. యస్. రోడ్డు రవాణా కార్పొరేషన్ అనుసరిస్తున్న జాప్యపు వైఖరిని శాసనమండలి సభ్యులు శ్రీ మగ్దూం మొహియుద్దీన్ విమర్శించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ శాఖ సర్వసభ్య సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ఆయన పై విధముగా అన్నారు. శ్రీ మగ్దూం, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు కూడాను.

హైదరాబాద్‌శాఖ ద్వితీయ సర్వసభ్య సమావేశం జూన్ 26, 27 తేదీలలో ఇక్కడ జరిగింది. యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వెంకటేశ్వరరావు యూనియన్ జెండా ప్రతిష్ఠాపన చేశారు. నగరశాఖ ఉపాధ్యక్షుడు శ్రీ పి. యస్. అబ్రహాం సమావేశానికి అధ్యక్షత వహించారు.

కష్టించి పనిచేసి, ప్రత్యర్థి యూనియన్ విచ్ఛిన్న చర్యలను భంగం చేయవలసిందిగా శ్రీ మగ్దూం ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

తాత్కాలిక కమిటీ కార్యకలాపాల నివేదికను కమిటీ బాధ్యుడు శ్రీ ఎ. రాముడు సమర్పించారు. చర్చల అనంతరం దానిని ఆమోదించారు.

వేతనస్కేళ్ళు, కరువుభత్యం, ప్రమోషన్ల బాధ్యత, సీనియారిటీ వంటి ప్రధాన సమస్యలపై చర్చల అనంతరం తీర్మానాలను ఆమోదించారు.

కీ॥ శే॥ హెచ్. మాపుస్కర్, జంక్షన్, లాల్‌బహదూర్ శాస్త్రి, రామ్ మనోహర్ లోహియా, విమలాచల, కె.ఎల్.నరసింహం, మార్టిన్‌లూథర్‌కింగ్, రాబర్టుకెనెడీ డిపో ఆవరణలో ప్రమాదవశాత్తు మరణించిన ఆర్. టి. సి. డిపో కేంద్ర కార్యాలయ వాచ్‌మెన్ శ్రీ అబ్దుల్ హమీద్‌లకు సంతాప తీర్మానాలను ఆమోదించారు. నిమిషంపాటు మౌనం వహించారు.

తరువాత జరిగిన హైదరాబాద్ శాఖ ఆఫీసు బేరర్లను, జనరల్ కౌన్సిల్ సభ్యులను, బ్రాంచి కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ కిషన్ పెర్షాద్, బ్రాంచి కార్యదర్శిగా శ్రీ అలీముల్లా సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు భాస్కరరావు, కె. లాజరస్, యస్. సమీయుద్దీన్‌లు ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీ యస్. బి. నరసింహం జహంగీర్ షరీఫ్, మహమ్మద్ అష్రఫ్‌లు కోశాధికారిగా శ్రీ కె. కె. రావు ఎన్నికైనారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో జనసంఘ్ పునఃప్రవేశం

భోపాల్, జూన్ 29

రెండు నెలల క్రితం మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వంనుండి ఉపసంహరించుకున్న జనసంఘ్ తిరిగి ప్రభుత్వంలో చేరాలని నేడు గ్వాలియర్‌లో జనసంఘ్ తుది నిర్ణయం చేసింది.

జూలై ఒకటవతేదీన తిరిగి ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ఈ నిర్ణయం జనసంఘ్ అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ రాష్ట్ర జనసంఘనాయకుల చర్చల అనంతరం జరిగింది.

తిరిగి మంత్రి వర్గంలో చేరేందుకు అనుమతిస్తున్నట్లు శ్రీ వాజ్‌పాయ్ తరువాత పత్రికల వారితో చెప్పారు.

మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్ ప్రభుత్వం స్థిరంగా వుంటుందని దానితో కాంగ్రెస్ ఆశలు అడియాసలై పోతాయని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

పార్టీ మార్చిన వారిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చుకునే విషయం చర్చించేందుకు కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు వచ్చే జూలై 3 వ తేదీన ఢిల్లీలో సమావేశం కానున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణసింగ్, రాజమాత విజయరాజె సింధియా, రాష్ట్ర జనసంఘ కార్యదర్శులమధ్య సంతృప్తికరమైన చర్చలు జరిగిన తరువాత జనసంఘ్ ప్రభుత్వంలో పాల్గొనాలని నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రిగావున్న శ్రీ సకిలేచా జనసంఘ్‌సభ నాయకత్వం వహిస్తారు. కాని మంత్రి పదవులలో వ్యక్తుల మార్పు జరుగవచ్చునని తెలియ వచ్చింది.

పోలీసులు ఏపార్టీతో చేతులు కలపరాదు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ జూన్ 30

పోలీసులు ఎవరో ఒకరి సహాయం చేసుకుంటారని, అయితే వారు తమంతటగా ఏ పక్షం లేదా పార్టీతో చేతులు కలపరాదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు.

జూన్ 6 వ తేదీన ఖమ్మంజిల్లా చినగోపతి గ్రామంలోను, నల్గొండజిల్లా సూర్యాపేట తాలూకా ముకుందాపురంలోను జరిగిన ఘటనలపై శ్రీ టి. నాగిరెడ్డి, రజబ్ అలీ మరో 40 మంది ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి సభలో ఒక ప్రకటన చేశారు.

జూన్ 6 న చినగోపతిలో తిరుపతయ్య అనే వ్యక్తి, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ అప్పు వెంకయ్యతో కలిసి శ్రీ కె. గోపాలరెడ్డి అనే వ్యక్తివద్దకు వెళ్ళి తిరిగి వస్తుండగా శ్రీ కె. నరసింహారెడ్డి అను వ్యక్తి కాల్పులు జరిపారు. దాని ఫలితంగా తిరుపతయ్య నేలకొరిగాడు. వెంకయ్య గాయపడ్డాడు. వారిరువురు ఆస్పత్రిలో చేర్చబడ్డారు. తరువాత తిరుపతయ్య గాయాల ఫలితంగా మృతిచెందాడు. నరసింహారెడ్డి అరెస్టు చేయబడ్డారు. భారత శిక్షాస్మృతిలోని 302 సెక్షన్ క్రింద అభియోగం దర్యాప్తు చేయబడినది అని ముఖ్యమంత్రి తన ప్రకటనలో తెలిపారు.

సూర్యాపేట తాలూకా ముకుందాపురంలో జూన్ 11 న రెండు వర్గాలమధ్య కొట్లాట జరగగా పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది. ఆ విషయంపై మెజిస్ట్రేట్ దర్యాప్తు జరుగుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు

33 హత్యలు

అంతకుముందు రజబ్ అలీ తీర్మానంపై ప్రసంగిస్తూ, ఒక్క ఖమ్మం జిల్లాలోనే గత 6 సంవత్సరాల్లో 33 హత్యలు జరిగాయని, వాటిలో అనేక హత్యలకు బాధ్యులైనవారికి రక్షణ యిచ్చేందుకు కాంగ్రెసునాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

చినగోపతిలో తిరుపతయ్య హత్యానంతరం ప్రచారం జరిగినదేమని, వ్యవసాయ కార్మికులను భయభ్రాంతులను చేసి సంఘాలుగా ఏర్పడటానికి ఇష్టపడని భూస్వాముల చర్య ఇది అన్నారు.

సూర్యాపేట తాలూకా ముకుందాపురంలో రెండు ప్రత్యర్థి వర్గాలకు చెందిన కాంగ్రెస్‌వారు రాత్రిపూట హరిజన కాలనీపై దాడిచేశారని శ్రీ బి.నరసింహారెడ్డి (మార్క్సిస్టు) అన్నారు. కాంగ్రెసువారితో పాటు పోలీసులు కూడా వున్నారని ఆయన చెప్పారు.

ఖమ్మంజిల్లాలో శాంతిభద్రతల సమస్య కమ్యూనిస్టులు బలంగా వున్న ఖమ్మం తాలూకాకే సంబంధించినవని శ్రీ జి. సత్యనారాయణ (కాంగ్రెస్) అన్నారు. చినగోపతి కాంగ్రెస్ గ్రామం పంచాయతీ అధ్యక్షుడు కాంగ్రెస్ వ్యక్తి. ఇది కీలకమైన గ్రామం. ఈ గ్రామాన్ని ఎట్లాగైనా రాజకీయ పార్టీ తన ప్రభావాన్ని పరిసర గ్రామాలకు వ్యాప్తి చెందించలేదు. కమ్యూనిస్టులు హరిజన కాలనీపై దాడి చేశారని, తత్ఫలితంగా కొందరు హరిజనులకు గాయాలు వచ్చాయని ఆయన చెప్పారు.

ప్రపంచ ద్రవ్యమార్కెట్‌లో ఫ్రాంకు సంక్షోభం

పారిస్, జూన్ 29

ఫ్రాన్సు మారక ద్రవ్యమైన 'ఫ్రాంకు' నేడు అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్టులో తీవ్ర సంక్షోభంలోపడింది.

గత నవంబరులో బ్రిటిషు పౌను విలువ పడిపోకముందు అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్టులో పౌనువిలువ పడిపోతుందని పుకార్లు వ్యాపించి నప్పుడు బ్రిటిషు పౌను ఎదుర్కొన్నట్లుగానే నేడు ఫ్రాంకు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది.

అయినప్పటికీ వచ్చే వారం రోజులలోగాని, లేక అనంతర భవిష్యత్తులోగాని ఫ్రాంకు విలువ పడిపోతుందని ఇక్కడి ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడే అవకాశాలున్నాయి.

ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాల్ ప్రతిష్ఠను కాపాడుకోవడం ఒక పెద్ద సమస్య అని, అందుకోసం ఫ్రాంకు విలువ పడిపోకుండా డిగాల్ తీవ్ర ప్రయత్నం చేయడం ఖాయమని పి. టి. ఐ. వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

అయినప్పటికి డిగాల్ ఫ్రాంకువిలువ తగ్గించడం తప్పకపోవచ్చునని, ఈ గండం నుండి డిగాల్ ఎలాతప్పించుకుంటారో ఆర్థిక నిపుణులకు సైతం బోధపడకుండా వున్నది.

ఫ్రాన్సు చరిత్రలో జరగనంతటి సంక్షోభం సమ్మెలు ఉధృతంగా జాతీయ స్థాయిలో జరిగాయి. మూడువారాలపాటు ఉత్పత్తి ఆగిపోయింది. దానివలన 1968 వ సంవత్సరపు ఫ్రాన్సు అంతర్జాతీయ చెల్లింపుల నిల్వలు పడిపోయాయి. ఫ్రెంచి కార్మికులకు 10 నుండి 17 శాతం వరకు అధిక వేతనాలను చెల్లించవలసి వచ్చింది.

కర్నూలుజిల్లాలో కూరగాయల విత్తనం చాలా తక్కువ అని అది ఇప్పుడిప్పుడే పెరుగుతున్నదని అందుకై నందికొట్కూరులో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ శాఖను ప్రారంభించారు.

గట్టి మెజారిటీగల ప్రభుత్వం

ఫ్రెంచిప్రజలకు డిగాల్ విజ్ఞప్తి

పారిస్, జూన్ 21

ప్రభుత్వానికి గట్టి మెజారిటీ వుండే పార్లమెంటును ఎన్నుకోవాలి అని ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డిగాల్ నిన్న తమ దేశ ప్రజలనుద్బోధించారు.

రేపటి నుంచి ఫ్రాన్సులో జనరల్ ఎన్నికల రెండవ దశ ప్రారంభం అవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన యీ రోజు సుమారు 6 నిమిషాలపాటు టెలివిజన్ ప్రసంగం గావించారు.

"రిపబ్లిక్ పరిపాలన జారిపోయే ప్రమాదం తప్పించుకున్నాం. ఇప్పుడు మనం దానిని వ్యవస్థీకరించుకోవాలి. సరైన, గట్టి విధానాలు అమలు జరిపేందుకు అంగీకరించు బలంగల ప్రభుత్వం అవసరం

ఉత్పత్తి, ఉత్పాదక శక్తి పెంపొందించాలి. తద్వారా ధరల పెరుగుదలను అరికట్టాలి. లేకపోతే యిటీవల పెంచిన వేతనాల విలువ పడిపోతుంది. నిరుద్యోగం ప్రాప్తిస్తుంది. అని ఆయన అన్నారు.

"మన రిపబ్లిక్ స్వతంత్రంగా వ్యవహరించాలి. యూరపు ఖండం అంతటిలోనూ వర్తకాన్ని పెంపొందించుకోవాలి. ఉమ్మడి మార్కెట్ దేశాలతో మనవర్తకాన్ని యిబ్బడిగా పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.

మహారాష్ట్రలో పరిశ్రమాభివృద్ధి

జపాన్ సహకారం

బొంబాయి, జూన్ 21

జపాన్‌లోని ప్రముఖ మత్స్య పారిశ్రామిక సంస్థ, మహారాష్ట్ర మత్స్య కార్పొరేషన్‌తో కలసి, సముద్ర తీరాన, లోతుసముద్రంలో మత్స్య వనరుల పరిశీలించి, పరిశ్రమ స్థాపనకై సహాయం చేయుటకు అంగీకరించినదని, పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహారాష్ట్ర మత్స్యశాఖా మంత్రి శ్రీ హెచ్. జి. వర్తక్ తెలియచేశారు.

ప్రైవేటు బ్యాంకులకు నిజలింగప్ప సూచన

బెంగుళూరు జూన్ 29

వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధికి తగిన సాయం చేసేందుకు ముందుకు రావలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ప్రైవేటు బ్యాంకులను ఉద్దేశిస్తూ నేడు ఇక్కడ ఒక బ్యాంకు ఏర్పాటుచేసిన సభలో అన్నారు.

బ్యాంకులు పాత పద్ధతులను వదులుకొని సమకాలీన అవసరాలను గుర్తించాలని ఆయన అన్నారు.

కవచపు పతికా హామీగా ఉండే పెద్ద, మధ్యతరగతుల ప్రాజెక్టులకు మొట్టమొదటి ప్రాముఖ్యత యివ్వాలని, చిన్నపరిశ్రమలకూ కూడా అవకాశమివ్వాలని ఆయన తెలిపారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కూడా ప్రసంగించారు.

170 ఉన్నత పాఠశాలల్లో నూతనంగా 10 వ తరగతి

రాష్ట్ర శాసనసభలో విద్యామంత్రి వెల్లడి

హైదరాబాదు, జూన్ 29

రాష్ట్రంలోని మొత్తం 170 ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతిని ప్రారంభించటానికి అనుమతి ఇవ్వడం జరిగిందని నేడు రాష్ట్ర శాసనసభలో విద్యా మంత్రి శ్రీ టి. వి. రాఘవులు వెల్లడించారు.

శ్రీయుతులు పి. సుబ్బయ్య, చిట్టూరి ప్రభాకరచౌదరి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ ఆయన ఇందుకు ఆర్థిక శాఖ కూడా అనుమతి ఇచ్చిందనీ, ఇందువల్ల ప్రభుత్వానికి అదనంగా రు. 13 లక్షలు ఖర్చు కాగలవని తెలిపారు.

చాలా పాఠశాలల్లో 8, 9 తరగతులను ప్రారంభించవలసిన అవసరం వుందనీ, అయితే నిధుల కొరతవల్ల ఈ పని జరగటం లేదని మంత్రి అన్నారు.

విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దినందుకు మొత్తం 5 ఏండ్ల కాలానికి చెందిన రు. 1.50 లక్షలను ప్రభుత్వం ఉపాధ్యాయులకు బాకీవున్నదని ఆయన వెల్లడించారు.

10 వ తరగతి హైస్కూళ్ళలో చివరి తరగతి అనీ, 11 వ తరగతి విద్యార్థులు పాసుకావటానికి వీలుగా తగినన్ని అవకాశాలు వారికి ఇవ్వబడుతాయనీ ఆయన వెల్లడించారు.

బంగారు కంట్రోలు పొడిగింపు

రాష్ట్రపతి ఆర్డినెన్స్

న్యూఢిల్లీ, జూన్ 29

బంగారు కంట్రోలు ఉత్తర్వులను పొడిగిస్తూ రాష్ట్రపతి డాక్టరు జాకిర్ హుస్సేన్ నేడు ఒక ఆర్డినెన్స్‌ను జారీచేశారు.

నూతనంగా జారీ చేయబడిన ఈ ఆర్డినెన్స్‌వల్ల 5 సవర్ల వరకు బంగారాన్ని కానుకలరూపంలో గాని, మారకం రూపంలో గాని ఒకరి నుండి మరొకరు పొందవచ్చు. అంతకు లోగడగల ఉత్తర్వులకన్న ఈ ఆర్డినెన్స్‌లో పెద్ద మార్పులు లేవు.

అయితే బంగారు నగలను అమ్మటం పైనా, కొనుగోలు చేయటంపైనా గల నిషేధ ఉత్తర్వులు కొనసాగుతూనే వుంటాయి.

భిక్షుక వృత్తి నిరోధ పథకం

ముఖ్యమంత్రి సమాధానం

హైదరాబాదు, జూన్ 29

భిక్షుక వృత్తిని నిషేధించే పథకమేమీ లేదని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ ముక్కు వేమయ్య, గున్నయ్యలకు సమాధానంగా చెప్పారు.

కాని ఇందుకు సంబంధించిన చట్టాలు ఒకటి 1954 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంత) భిక్షుక వృత్తి నిరోధక చట్టమనీ, రెండవది ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) భిక్షుక వృత్తి నిరోధకచట్టం 1950 ఫసలీవి వున్నాయని ఆయన అన్నారు.

శ్రీ జి. సి. అప్పారావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి భిక్షుక వృత్తిని రద్దు చేసేందుకు ఒక బిల్లును ప్రవేశపెట్టే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో రబ్బరు, కోకోవా మొక్కలను వృద్ధిపరచే పథకమేదీ పరిశీలనలో లేదని మంత్రి శ్రీ చెంచు రామానాయుడు శ్రీ వేమయ్యకు తెలిపారు. కాని రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ప్రయోగాత్మకంగా యాభై ఎకరాలలో కోకో వాను ఉత్పత్తి చేస్తున్నారని ఆయన అన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో కాఫీమొక్కల పెంపకానికి ప్రోత్సాహమిచ్చామనీ, 1965-66 లో 302 ఎకరాలలోనూ 1966-67 లో 251 ఎకరాలలో కాఫీమొక్కల పెంపకం జరిగిందని ఆయన అన్నారు.

అ. భా. పోస్టల్ ఉద్యోగుల యూనియన్ వార్షిక సమావేశం

జైపూర్, జూన్ 27

అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల యూనియన్ (పోస్టుమేన్‌లు, 4 వతరగతి) వార్షిక మహాసభ నేడిక్కడ పూర్తి అయింది. స్టాండింగ్ కమిటీ జూలై 11 న ఢిల్లీలోను, వర్కింగ్ కమిటీ బొంబాయిలో సెప్టెంబర్ లేక అక్టోబరులోను సమావేశమౌతాయి.

శ్రీ కిషన్ చంద్ యూనియన్ అధ్యక్షులుగాను, శ్రీ రామచంద్రరావు వర్కింగ్ ప్రెసిడెంట్‌గాను, శ్రీ ఆదినారాయణ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనారు.

ఉచిత పాఠశాలలపైనా, ఇతర ధర్మ సంస్థలపైనా ఆస్తి పన్ను రద్దుచేయాలని సికింద్రాబాద్ పౌరులు రాజధాని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు.

లేడీడాక్టర్ ఘాతుకానికి పసిబిడ్డ మృతి

సిద్దిపేటలో

సిద్దిపేట, జూన్ 30

ప్రభుత్వ ప్రసూతిగార అధికారిణిగా సిద్దిపేట లేడీడాక్టరు 7, 8, మాసాలనుండి పనిచేస్తూంది. ఆమె వచ్చినప్పటినుండి లంచం లేకుండా ప్రసూతిగారంలో ఏ ఒక్కరికీ ప్రవేశం వుండుటలేదు.

రు. 50 నుండి రు. 200 దాకా లంచం తీసుకుంటుంది. గ్రామాలనుండి వచ్చే పేద ప్రజలు సైతం ఆమెకు ఫీజు ఇవ్వందే పరీక్ష చేయరు. డబ్బు లేని పేదప్రజలు తమవంటిపై నున్న వస్తువులను అప్పటికప్పుడు బజారులో అమ్మి ఆమెకు ముడుపు చెల్లించుకున్న సంఘటనలు అనేకం. లంచాన్ని చెల్లించే వరకు రోగినైనా కూడా చూడని నిర్దయురాలు. జూన్ 20 న ఎనుగానేపల్లి గ్రామస్థుడు పి. శంకరయ్య భార్య ప్రసవవేదనతో ఆమె వద్దకిరాగా, రు. 50 లకు ఒప్పుకున్న పిదప లోపలకు తీసుకెళ్ళి సగం డబ్బు ఇస్తే తీసుకుని, పిండాన్ని కూడా సగం బైటకు తీసి, డబ్బు మొత్తం రాలేదని బాధతో అల్లాడుతున్న ఆమెను విడిచిపెట్టి తాను సినిమాకు వెళ్ళిపోయింది. ఫలితంగా ఆ పసి బాలుడు చనిపోయాడు.

సహించలేని ఇలాంటి కిరాతక చర్యలు అనేకం జరిగాయనీ, జిల్లా ఆరోగ్యశాఖాధికారికి ఈమె దుష్టచర్యలను వివరించటం జరిగిందనీ అయినా యింతవరకు ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం శోచనీయమని ప్రజలు భావిస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే ఆమెను సస్పెండు చేసి విచారించవలసినదిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

"సుడిగుండాలు" చిత్రం

శ్రీ ఆదుర్తి ప్రశంస

విజయవాడ, జూన్ 29

సినిమావ్యాపార మేగాని కళ కాదు అనిన వారిలో నేనూ ఒకర్ని. అయితే 'సుడిగుండాలు' చిత్రం సినిమాకూడా కళ మాత్రమేనని ఇప్పుడు చెప్పగల్గుతున్నాను. "నాకు పరిపూర్ణ సంతృప్తినిచ్చిన చిత్రం సుడిగుండాలు" అని సుడిగుండాలు చిత్రదర్శకుడు, నిర్మాణ భాగస్వామి అయిన శ్రీ ఆదుర్తి సుబ్బారావు నేటి సాయంత్రం శ్రీ ఫిలింస్ వారి ఆధ్వర్యాన జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు. సుడిగుండాలు చిత్రానికి రాష్ట్రప్రభుత్వం బంగారు నంది బహూకరించి గౌరవించిన సందర్భంగా ఈ సన్మానసభ స్థానిక ఫిలిం ఛాంబర్‌లో ఏర్పాటు చేయబడింది. ప్రజలను రెచ్చగొట్టే సీనులను పెట్టే అవకాశం ఉండికూడా అవి చెయ్యకపోవటమే ఈ చిత్రంలోని ప్రత్యేకత అని శ్రీ ఆదుర్తి అన్నారు.

ఈ చిత్రంలో సమస్య పరిష్కరించబడలేదన్న మిత్రుల విమర్శకు సమాధానమిస్తూ, ఇది జాతీయ సమస్య - దీన్ని క్రోడీకరణ మాత్రమే చేశాం. పరిష్కార మార్గాన్ని ఎవరికి వారే అన్వేషించుకోవాలని ఆయన అన్నారు. ఈ చిత్రాన్ని ధనం కోసం తియ్యలేదని చెప్తూ, విదేశాలలో మరికొన్ని చిత్రాలుగా లాభం తెచ్చుకొంటూ ప్రయోగాత్మక చిత్రాలు తీయగల్గుతున్నారని అలాంటి అవకాశాలుంటే ఇక్కడ కూడా తీయగల్గే వారమని ఆయన అన్నారు. ఈ సన్మానం గావించిన శ్రీఫిలింస్‌కు కృతజ్ఞత అర్పించారు.

శ్రీ పీలంరాజు వెంకటశేషయ్య అధ్యక్షత వహించిన ఈసభకు, శ్రీ కాటగడ్డ నరసయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు గొల్లపూడి మారుతీరావు ప్రభృతులు ఆదుర్తిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. సభకుముందు అల్పాహార విందు గావించబడింది.

దక్షిణమధ్య రైల్వేలో క్లెయిముల విచారణ శాఖ

హైదరాబాదు, జూన్ 28

దక్షిణ మధ్య రైల్వే 1968 జూలై 1 నుండి క్లెయిముల విచారణకు ఒక శాఖను ప్రవేశపెడుతోంది. సికింద్రాబాదులోని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటుకు తమ క్లెయిములను గురించి తెలుపుకున్నా ఆ విషయం మూడు నెలలైనా పరిష్కారం కాకుండా వుంటే, ఆఫీసు పనిచేసే రోజున ఉదయం 10-30 నుండి సాయంత్రం 4-30 వరకు అందుకు ప్రత్యేకంగా నియమించబడిన గుమాస్తావద్దకు వెళ్ళి అడగవచ్చును. రెండు మూడు రోజులలో వారి క్లెయిము ఏ దశలో వున్నదీ వివరించబడుతుంది.

విజయవాడలో ఉగ్రవాదుల సమావేశం

"విప్లవ కమ్యూనిస్టుపార్టీ" యేర్పాటుపై చర్చలు ?

విజయవాడ, జూన్ 29

మార్క్సిస్టుపార్టీ నుండి బహిష్కరింపబడిన ఉగ్రవాదులు ఈరోజు మధ్యాహ్నం తమ భవిష్యత్తును రూపొందించుకొనడానికి యిక్కడ సమావేశం ప్రారంభించారు.

ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది. చర్చలలో పాల్గొంటున్న ప్రముఖ నాయకులలో కొల్లా వెంకయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చం. పుల్లారెడ్డి నాగిరెడ్డి వున్నారు.

నేడు జరిగిన చర్చల ధోరణి యేమిటో యింతవరకు తెలియకపోయినప్పటికీ, పశ్చిమ బెంగాల్, కేరళ, ఆంధ్రప్రదేశ్‌ల లోని ఉగ్రవాదులతో "విప్లవ కమ్యూనిస్టు పార్టీ"ని రూపొందించే విషయంపై చర్చలు జరిగినట్లు పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

రేపు సాయంత్రానికి స్పష్టమైన కార్యక్రమం బయల్పడగలదని తెలుస్తున్నది.

బలాబలాలు

మార్క్సిస్టుపార్టీలో తమ బలాబలాల సమస్య నేటి సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నదని యు. యన్. ఐ విలేకరి వ్రాస్తున్నాడు.

యు. యన్. ఐ విలేకరి యింకా యిలా వ్రాస్తున్నాడు:

రెండు జిల్లా కమిటీలు మినహా, రాష్ట్రంలో వున్న అన్ని జిల్లా కమిటీలు తమ పక్షాన వున్నాయని ఉగ్రవాదుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

నేటి సమావేశంలో వివిధ కార్యకర్తలు, నాయకులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. వివిధ జిల్లాలనుండి వచ్చినవారు తమ రిపోర్టు లిచ్చారు.

నేటి సమావేశానికి ఖమ్మం, తూర్పు గోదావరిజిల్లాల కార్యదర్శులు మినహా, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లా కమిటీల కార్యదర్శులు ప్రతినిధులు హాజరైనారు.

మార్క్సిస్టు పార్టీలోని 30 శాతం సభ్యులు పార్టీ నిర్మాణ కార్యకలాపాలలో పాల్గొనే యితర సభ్యులు తమ అభిప్రాయాలలో భాగం పంచుకొంటున్నారని ఉగ్రవాదుల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

జిల్లాకమిటీల ప్రతినిధులతోపాటు 7గురు రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశానికి హాజరైనారు. మరో యిద్దరు రాష్ట్ర కమిటీ సభ్యులు ఉగ్రవాదుల అభిప్రాయాలను ధృవీకరించినా తాము సమావేశానికి రాలేకపోయామని తెలియచేశారు.

కమ్యూనిస్టుపార్టీ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కొండజాతుల వారిలో వస్తున్న "వెల్లువ"ను కార్యవర్గం సమీక్షించుతుంది.

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్య వ్యవసాయ కార్మికుల సమస్యలు, కార్మికోద్యమ నిర్మాణంపైకూడా చర్చలు జరుపుతుంది.

బుడాపెస్ట్‌లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ సన్నాహక సమావేశం నిర్ణయాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో విభేదాలను పరిష్కరించటానికి నవంబర్‌లో బుడాపెస్టు సమావేశంలాంటి సమావేశం జరపాలన్న నిర్ణయం, జెకోస్లొవేకియాలో ప్రజాతంత్ర సంస్కరణల క్రమాన్ని, సోషలిస్టు ప్రజాస్వామ్య సమస్యలు యీ సమావేశంలో చర్చించబడతాయి.

దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ యన్. కె. కృష్ణన్ నివేదిక యిచ్చారు.

దేశంలో పంటలు బాగా పండినాయని చెబుతున్నప్పటికీ ఆర్థిక తిరోగమనం తొలగిపోతున్నదని చెబుతున్నప్పటికీ జాతీయ ఆర్థిక విధానం యింకా ప్రతిష్టంభనలో వున్నదనీ, విషమిస్తున్న యీ పరిస్థితిని బాగుచేయటానికి సమూలమైన నిర్మాణ మార్పులు రావాలని అయన తమ నివేదికలో తెలియజేసినట్లు తెలుస్తున్నది.

భారతదేశంలోని పరిస్థితి, వియత్నాం యుద్ధం ఫలితంగా పెట్టుబడిదారీ ప్రపంచంలో తీవ్రమౌతున్న రాజకీయ ఆర్థిక సంక్షోభంలో ముడిపడివున్నదని, ఆయన తెలిపారు.

నిరంతరం పెరుగుతున్న ఆహారధరలు ఆహారకొరత, పశ్చిమబెంగాల్ ఒరిస్సా, మైసూర్‌లాంటి రాష్ట్రాలలో ఆకలిచావులు, ఆర్థికవిధాన వైఫల్యాలను రుజువు చేస్తున్నాయని తెలిపారు.

పారిశ్రామిక రంగం

పారిశ్రామిక రంగంలో గూడా యిలాంటి పరిస్థితే వున్నదని శ్రీకృష్ణన్ తమ నివేదికలో తెలియచేశారు.

వేతనాలు, ఉద్యోగాల సమస్యపై "చాలా పెద్ద సంక్షోభం" రానున్నదని యీ నివేదికలో తెలియచేయబడింది. పశ్చిమబెంగాల్‌లో సమ్మె వెల్లువ తప్పదని తెలిపారు.

సోవియట్ యూనియన్ యిచ్చిన ఎగుమతి ఆర్డర్ల మూలంగా కొన్ని పరిశ్రమలలో పరిస్థితి కొంత మెరుగుపడినా ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ దిగజారిపోతున్నదని తెలిపారు.

వనరులు లేకపోవటంవలన, ప్రణాళికలకు పూర్తి ప్రతిష్టంభన కలిగిందనీ, విదేశీ మారక ద్రవ్యం క్షీణించిపోతున్నదనీ, నిరుద్యోగ పరిస్థితి అత్యంత తీవ్రంగా వున్నదని తెలిపారు.

మార్క్సిస్టు పార్టీలో చీలిక

మార్క్సిస్టు పార్టీలో ఏర్పడిన చీలిక, కొంతమేరకు కమ్యూనిస్టు సభ్యుల లోనూ, సానుభూతిపరులలోనూ ఐక్య కార్యాచరణకు నూతన ప్రేరేపణ కల్పించగలదని కమ్యూనిస్టుపార్టీ ఆశిస్తున్నదని యీ నివేదికలో తెలియచేశారు.

మార్క్సిస్టు పార్టీ పాలిట్ బ్యూరో అంధ "విప్లవ వాదులను" బహిష్కరించటంతో చీలిక సిద్ధాంతం యెలా బయటపడిపోతున్నదీ ప్రజలు తెలుసుకోగల్గుతున్నారని యీ నివేదికలో తెలియచేయబడింది.

బెల్గ్రేడ్‌లో దినేష్‌సింగ్

బెల్గ్రేడ్, జూన్ 29

భారత - యుగోస్లావియా దేశాలమధ్య వాణిజ్యాన్నిగూర్చి చర్చించేనిమిత్తం భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడకు చేరుకున్నారు.

సోవియట్ పర్యటనను ముగించుకుని ఇక్కడకు చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో యుగోస్లావియా వాణిజ్యమంత్రి మెరన్ మెజక్, ఇతర ప్రభుత్వోద్యోగులు, భారతరాయబారి తదితరులు స్వాగతం ఇచ్చారు.

ఆర్థిక సహకారాన్ని గూర్చిన యుగోస్లావియా భారత సంఘంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ దినేష్ సింగ్ జూలై 3 వరకు ఇక్కడ వుంటారు.

ఉభయ దేశాల మధ్యగల ప్రస్తుత వాణిజ్య సంబంధాలగూర్చి, వాణిజ్య వ్యత్యాసాలను తొలగించే విషయంగూర్చి నేడు ఉదయం ఇక్కడ ప్రారంభమైన యుగోస్లావియా, భారతసంఘం చర్చలు ప్రారంభించింది.

విదేశ మార్కెట్లలో ఉభయదేశాలూ కలిసి ప్రవేశించే విషయంగూర్చి నేడు ఈ సంఘం చర్చలు జరుపుతుంది.

భారత్, యుగోస్లావియా, యు. ఎ. ఆర్. దేశాలమధ్య గల త్రైపాక్షిక వాణిజ్య సంబంధాలకు సంబంధించిన సమస్యలను గూర్చి కూడ ఈ సంఘం చర్చలు జరుపుతుంది.

కేరళ మార్క్సిస్టు పత్రిక పాతపాట

కమ్యూనిస్టులపై ఆరోపణల పునశ్చరణ:

సమన్వయ కమిటీ నిర్ణయాలకు విఘాతమని విమర్శ

తిరువనంతపురం, జూన్ 29

కేరళలో మార్క్సిస్టుపార్టీని మినహాయిస్తూ ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి కమ్యూనిస్టునాయకులు శ్రీ టి. వి. థామస్ కుట్రపన్నారని, కాని ఆఖరిక్షణంలో కొన్ని అవాంతరాలవల్ల ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారని, ఈవిషయం గత మూడురోజులుగా జరిగిన ఐక్యసంఘటన సమన్వయ కమిటీలో రుజువయ్యిందని కేరళ మార్క్సిస్టుపార్టీ అధికార పత్రిక 'దేశాభిమాని' నేటి ఉదయం మూడుకాలాలతో ప్రముఖంగా ఒక తప్పుడు ప్రకటన చేసింది ఈ విషయమై తన తీవ్ర అసమ్మతిని తెలియజేస్తూ కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీకి నేడొక లేఖవ్రాసింది.

గత మూడురోజులుగా జరిగిన కేరళ ఐక్య సంఘటన సమన్వయ కమిటీ సమావేశాల్లో కమ్యూనిస్టు మంత్రి శ్రీ టి. వి. థామస్‌పై నంబూద్రిపాద్ చేసిన ఆరోపణలను రుజువు చేయవలసిందిగాను, అలా కాని పక్షంలో క్షమాపణ కోరుకోవాలని కమ్యూనిస్టుపార్టీ సవాలు చేసింది. అంతకుముందు తాను రుజువుపరచలేని పక్షంలో క్షమాపణ కోరుకుంటానని శ్రీ నంబూద్రిపాద్ ప్రగల్భాలు పలికారు. కాని ఈ సమావేశాల్లో నంబూద్రిపాద్ ఆరోపణలు నిరాధారాలని ఐక్య సంఘటనలోని అన్ని పార్టీలు మార్క్సిస్టు పార్టీని మందలించాయి. ఇకపై ఐక్య సంఘటనను బహిరంగపర్చే ఈ ఆరోపణ, ప్రత్యారోపణలు కట్టిపెట్టాలని ఈ కమిటీ నిర్ణయించారు. ఆ నిర్ణయంపై కమ్యూనిస్టు పార్టీ తన హర్షాన్ని ప్రకటించటం పాఠకులకు విదితమే.

భవిష్యత్తులో ఐక్య సంఘటనలోని భాగస్వామ్య పార్టీలుగాని, మంత్రులుగాని, బహిరంగ ఆరోపణ, ప్రత్యారోపణలను కట్టిపెట్టాలని ఐక్య సంఘటన తీర్మానించిన ఉన్నతాశయాన్ని మార్క్సిస్టు పార్టీ అధికార పత్రిక దేశాభిమానిలోని తప్పుడు ప్రకటన విఘాతాన్ని కలిగిస్తుందని కమ్యూనిస్టు పార్టీ తన లేఖలో వివరించింది.

ఆ ప్రకటనలోని తప్పుడు ప్రచార ప్రవాహాన్ని వెంటనే సరిదిద్దుకోవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీని కోరింది.

ఐక్యసంఘటన నిర్ణయంపై శ్రీ శంకర్‌నారాయణన్ విమర్శ

ఐక్యసంఘటన ముఖ్యమంత్రి ఐక్య సంఘటనలోని మరో మంత్రిపై చేసిన ఆరోపణ చాలా తీవ్రమైనదని, అలాంటి ఆరోపణలను అణచివేయడానికి ఐక్యసంఘటన సమన్వయ కమిటీ చేసిన ప్రయత్నం ప్రజలను మోసం చేయడమేనని కేరళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. శంకర్‌నారాయణన్ విమర్శించారు.

ఈ ఆరోపణలోని సత్యం ఐక్యసంఘటనలోని భాగస్వామ్య పార్టీల తగవును తీర్చడం కాదని, ప్రజలకు ఆ ఆరోపణలోని నిజానిజాలు తెలియజేయాలని ఆయన అన్నారు. అందుచేత ఐక్య సంఘటనలోని భాగస్వాములు ఆరోపణ, ప్రత్యారోపణలను కట్టిపెట్టాలని నిర్ణయించినంతనే యీ సమస్య పూర్తి కాదని శ్రీ శంకర్ నారాయణన్ అన్నారు.

బాధ్యత గలముఖ్యమంత్రి ఆ ఆరోపణలను బహిరంగంగా ప్రజలముందు చేశారని, ఐక్య సంఘటనలో చేయలేదని, అందుచేత ఆ ఆరోపణలను బహిరంగంగా ప్రజల ముందే రుజువుపరచవలసిన బాధ్యత వున్నదని ఆయన అన్నారు.

ఐక్యసంఘటన సమన్వయ కమిటీలో ఈ సమస్యను ప్రస్తావిస్తే, ఆ ప్రస్తావనతో ప్రజలకేమీ సంబంధములేదని, ఇదితమ్మని బొమ్మని చేయటమేనని ఆయన అన్నారు.

వ్యవసాయ రంగంలో మార్క్సిస్టులు అశాంతిని రెచ్చగొడుతూ స్వపార్టీయోధులతో తిరోగమనం పట్టించారని శ్రీ శంకర్‌నారాయణన్ అన్నారు.

తాము నిర్వహించిన ఆందోళనపట్ల మార్క్సిస్టుపార్టీ మౌనం

ఆహార ధర సమస్యలపై మార్క్సిస్టు పార్టీ ఆందోళనచేయాలని ఒంటెత్తు పోకడగా ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను గత మూడు రోజులుగా జరిగిన ఐక్యసంఘటన సమన్వయ కమిటీలో ప్రస్తావించకపోవటం ఆశ్చర్యాన్ని కలిగించింది.

సబ్ - కమిటీ యేర్పాటుకు సమన్వయ కమిటీ నిర్ణయం

ఐక్యసంఘటన ప్రభుత్వం వచ్చేకొద్ది నెలల్లో చేపట్టవలసిన తక్షణ కార్యక్రమాన్ని రూపొందించేందుకు అందుకవసరమైన ఐక్యసంఘటనలోని వివిధపార్టీల అభిప్రాయాలను సేకరించేందుకు ఒక సబ్-కమిటీని ఏర్పాటు చేయుటానికి సమన్వయ కమిటీ నిర్ణయించింది.

ఈ సబ్-కమిటీలో ఐక్య సంఘటనలోని ఏడు పార్టీల తరపున ఒక్కొక్క ప్రతినిధి వుంటారు. ఈ సబ్ కమిటీ వివిధ పార్టీల అభిప్రాయాలను సేకరించి ఐక్య సంఘటన ప్రభుత్వం తక్షణం చేపట్టవలసిన ఉమ్మడి కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది. దానివలన ఐక్య సంఘటన ప్రభుత్వం సుగమంగా కార్యక్రమాలను నిర్వహించడానికి వీలుంటుంది. ఈ సబ్ కమిటీ చేసిన కార్యక్రమ కార్యదర్శివర్గం, ఇద్దరుగాని, అంతకంటే ఎక్కువమంది గాని కన్వీనర్లు వుంటారు.

మంత్రుల విభాగాలవారీగా రూపొందించే విషయమై వివిధ మంత్రిత్వశాఖలకు సమాలోచనా కమిటీలను ఏర్పాటు చేసే విషయమై, ముఖ్యమైన సబ్సిడీ ఇవ్వాలా, వద్దా అనే విషయమై, ఉమ్మడి లెజిస్లేచర్ పార్టీ ఏర్పాటు విషయమై, తిరుగుబాటు సంయుక్త సోషలిస్టుపార్టీ మంత్రులను మంత్రి వర్గం నుంచి తొలగించాలని జాతీయ యస్ యస్ పి. కోరినట్లుగా తొలగించాలా, వద్దా అనే విషయాలను ఈ సబ్‌కమిటీ నిర్ణయిస్తుంది.

ఉమ్మడి లెజిస్లేచర్ పార్టీని ఏర్పాటు చేయాలనే విషయమై మార్క్సిస్టు పార్టీ తప్ప అన్ని పార్టీలు అంగీకరిస్తున్నాయి.

జూలై 17, 18 తేదీలలో తిరిగి జరగనున్న సమన్వయ కమిటీ సమావేశాలలో ఈ సబ్ కమిటీ తన ప్రతిపాదనలను, నిర్ణయాలను సమర్పిస్తుంది.

గతంలో కొందరు మంత్రులపై పూర్వపు సబ్ కమిటీలు చేసిన ఆరోపణలను కూడ ఈ సబ్ కమిటీ పరిశీలిస్తుంది.

ఐక్యసంఘటన మంత్రివర్గంనుండి తిరుగుబాటు యస్. యస్. పి మంత్రులను తొలగించాలనే కేంద్ర యస్. యస్. పి డిమాండ్‌ను సమన్వయ కమిటీ తిరస్కరించింది. అలాగే తిరుగుబాటు యస్. యస్. పి తమకు ప్రాతినిధ్యం వహించని కమిటీ సమన్వయ కమిటీ నుండి తిరుగుబాటు యస్ యస్ పిని తొలగించాలనే కేంద్ర యస్. యస్. పి డిమాండ్‌ను కూడా సమన్వయ కమిటీ తిరస్కరించింది.

కేంద్ర యస్. యస్ పి. కి కూడా సమన్వయ కమిటీలో స్థానమివ్వాలా, వద్దా అనే విషయమై సమన్వయ కమిటీ ఇంతవరకూ ఏ నిర్ణయాన్నీ చేయలేదు.

(కేంద్ర ఎస్. ఎస్. పి. మంత్రివర్గంలో స్థానాన్ని కోరలేదు, కాని, సమన్వయ కమిటీలోనే ఉండాలనుకొంటున్నది. అయితే తిరుగుబాటు ఎస్. ఎస్. పి. ని తొలగించకపోతే తాము సమన్వయ కమిటీలో చేరబోమని కూడ కేంద్ర ఎస్. ఎస్. పి. తెలియజేసింది.)

సమన్వయ కమిటీ నిర్ణయాలపై కమ్యూనిస్టు పార్టీ హర్షం

సబ్ కమిటీని ఏర్పాటు చేయుటకు ఐక్య సంఘటన సమన్వయ కమిటీ చేసిన నిర్ణయంపై కమ్యూనిస్టు పార్టీ నేడొక ప్రకటనలో తన హర్షాన్ని తెలియజేసింది.

సమన్వయ కమిటీని పునర్వ్యవస్థీకరించాలని, తద్వారా ఐక్య సంఘటన ప్రభుత్వం యింకా చురుకుగా పనిచేయాలని కమ్యూనిస్టు పార్టీ చాలా కాలంగా సూచిస్తున్నది.

ఈ సబ్ కమిటీ ఏర్పాటువల్ల తన సూచనలు అమలు జరపబడతాయని, సమన్వయ కమిటీలో కొన్ని మార్పులు వచ్చి, ఐక్య సంఘటన ప్రభుత్వం యింకా సక్రమంగా పనిచేయుటానికి తోడ్పడగలదని తాను ఆశిస్తున్నానని కమ్యూనిస్టుపార్టీ ఆ ప్రకటనలో తెలియజేసింది.

హైదరాబాద్‌లో ఒకచోట పోలీసు కాల్పులు

త్రాగిన స్థితిలో కానిస్టేబుల్ దౌర్జన్య ఫలితంగా ఏర్పడ్డ ఘర్షణ

హైదరాబాద్, జూన్ 30

హైదరాబాద్ నగరశివార్లలోని చంద్రాయణగుట్ట సమీపంలోని పోలీసుస్టేషన్‌పై గతరాత్రి దాడిచేసిన 500 మందిని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరపగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో 25 మందికి స్వల్పమైన దెబ్బలు తగిలాయి.

తుపాకిగుండు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి ఆందోళనకరంగా లేదని తెలియ వచ్చింది.

ఒక స్త్రీని భంగపుచ్చేందుకు నిషాలో వున్న రిజర్వు కానిస్టేబుల్ ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో జనం గుమిగూడారు. దగ్గరిలోవున్న పోలీసుస్టేషన్ అధికారులు వెంటనే అతనిని లాకప్‌లో పెట్టారు. నేరస్థుల్ని తమకు అప్పగించవలసిందిగా జనం డిమాండ్ చేయగా పోలీసులు నిరాకరించారు తత్ఫలితంగా వీరు పోలీసుస్టేషన్‌పై రాళ్ళతోనూ, కర్రలతోనూ దాడిచేశారు.

చార్మినార్ కంట్రోల్‌రూమ్‌నుండి పోలీసు వచ్చేలోగా లాకప్‌లో వున్న తమ సహచరుని రక్షణార్థం దగ్గరలో వున్న రిజర్వు పోలీసులు గుంపుపై లాఠీ చార్జిచేశారు.

లాఠీచార్జీ చేసినందువల్ల కూడా ఫలితం కనిపించనందువల్ల కాల్పులు జరిగాయి. ఘర్షణలో రిజర్వు పోలీసు సబ్ఇన్‌స్పెక్టరుతోపాటు నలుగురు కానిస్టేబుల్స్ గాయపడ్డారు.

రెచ్చిపోయిన జనం వైర్‌లెస్ వ్యానును పోలీసు స్టేషన్ గాజు కిటికీలను ధ్వంసం చేశారు.

పరిస్థితి అదుపులోనే వుందని. కీలక ప్రాంతాలలో పోలీసు కావలా వుంచామని పోలీసు డిప్యూటీ కమీషనర్ పత్రికలవారికి తెలిపారు.

అక్రమచర్యకు పాల్పడ్డ కానిస్టేబుల్‌పై కఠినచర్య తీసుకుంటామని పౌరులకు ఆయన హామీ యిచ్చారు. ఘర్షణను రెచ్చగొట్టిన నలుగురు దుండగులను పోలీసులు అరెస్టు చేశారు.

రిజర్వు పోలీసులు శాసనాన్ని తమ అధికారంలోకి తీసుకోకుండా వుండేందుకు స్థానికంగా పెద్ద పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్, ప్రాంతీయ ప్రముఖులు పోలీసు అధికారికి తెలిపారు.

కాలిఫోర్నియాలో జాతి కల్లోలం

రిచ్‌మండ్ (కాలిఫోర్నియా), జూన్ 28

కాలిఫోర్నియాలోని రిచ్‌మండ్‌లో గత రెండు రోజులుగా సంభవించినజాతికల్లోలాల్లో, గృహదహనాలు, లూటీలు జరిగాయి. 120 మంది వ్యక్తులు నిర్బంధించబడ్డారు.

15 సంవత్సరాల నీగ్రో బాలుణ్ణి పోలీసులు కాల్చివేయటంతో ఈ ఆందోళనలు ప్రారంభమైనాయి. ఒక కారును దొంగిలించేడనే అనుమానంతో ఆ బాలుణ్ణి పోలీసులు గురువారంనాడు రాత్రి కాల్చివేశారు. దానితో నీగ్రో ప్రాంతం మీదుగా వందలాది వ్యక్తులు బయటకి వచ్చారని నిన్న పట్టణ మధ్య ప్రాంతంలో ఆందోళనలు ప్రారంభమైనాయని తెలుస్తున్నది. 350 మంది సాయుధ పోలీసులు పట్టణ రోడ్లపై పహరా కాస్తున్నారు.

విజయవాడ ప్రభుత్వ కళాశాలలకు డిగ్రీకోర్సుల దరఖాస్తులు పొడిగింపు

విజయవాడ, జూన్ 29

ఆంధ్ర యూనివర్సిటీ పి. యు. సి. పరీక్షఫలితాలు ఆలస్యంగా ప్రకటించిన దృష్ట్యా, స్థానిక ప్రభుత్వ యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కాలేజీలో పగలు సాయంత్రం సెక్షన్లలో డిగ్రీ కోర్సుల దరఖాస్తులు తీసుకునే కాలపరిమితి, వచ్చే నెల 3 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు పొడిగించబడినది. అప్లికేషన్‌ఫారాలు కళాశాలలో అమ్మబడునని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సత్యనారాయణగారు తెలియజేశారు.

బీహార్‌లో రాష్ట్రపతి పాలన

పలువురి వ్యాఖ్యలు

పాట్నా, జూన్ 30

బీహార్‌లో రాష్ట్రపతిపాలన విధింపుకు రాజకీయపార్టీలన్నీ హర్షాన్ని ప్రకటించాయి.

కమ్యూనిస్టు మంత్రి శ్రీ చంద్రశేఖర్ హర్షం

బీహార్ శాసనసభను రద్దుచేస్తూ రాష్ట్రపతిపాలన విధింపుకు చేసిన నిర్ణయానికి కమ్యూనిస్టుపార్టీ స్వాగతం పలుకుతోందని ఐక్యసంఘటన ప్రభుత్వంలోని వ్యవసాయ మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ (కమ్యూనిస్టు) అన్నారు. ప్రజాతంత్ర అధికారాన్ని అపహరించేందుకు శ్రీ భోలాపాశ్వాన్ సలహాపై రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయం దోహదకారిగా వుందని ఆయన అన్నారు. రాష్ట్రపతి పాలన విధించకూడదనే పట్టుదలతో కాంగ్రెస్ హైకమాండ్, జనతాపార్టీ సభ్యులు ఢిల్లీకి పరుగులెత్తటం వారి నిజ స్వరూపాలను తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్య

తాను రాజీనామా చేస్తూ శాసనసభను రద్దుచేసి రాష్ట్రపతి పాలనను విధించాలని పేర్కొన్న అంశాలను రాష్ట్రపతి ఆమోదించినందుకు సంతోషాన్ని వ్యక్తంచేస్తూ నేటి రాత్రి ఐక్యసంఘటన ముఖ్యమంత్రి శ్రీ భోలా పాశ్వాన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఈ చర్య ప్రజాస్వామ్యోద్దేశ్యాలను పూర్తి చేస్తూంది, స్వార్థంకోసం ప్రభుత్వాన్ని వినియోగించుకోదలచుకున్న శక్తులవల్ల పాలన పూర్తిగా ప్రజావ్యతిరేకంగా పరిణమించి పెడదారి పట్టింది. ఇప్పుడు ప్రజలకు మరియొక అవకాశం లభించింది. అవకాశవాదులెవరో నిజాయితీ పరులెవరో గుర్తించి సరియైన వారిని ఎన్నుకునే అవకాశం తిరిగి ప్రజలకు లభించిందని ఆయన అన్నారు.

శ్రీ మహామాయాప్రసాద్‌సిన్హా

మధ్యంతర ఎన్నికలను శాసనసభ్యులు అయిష్టంగా వున్నా దేశక్షేమం దృష్ట్యా ఈ చర్య వాంఛనీయమైనదేనని బి. కె. డి. అధ్యక్షులు శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ హర్షం!

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రపతిపాలనను హర్షిస్తూ నేడొక ప్రకటన చేసింది. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజేంద్ర మిశ్రా సంయుక్త - విధాయక్ ప్రభుత్వ అస్థిరతలను. లోపాలను గుర్తించి ఎన్నుకునే అవకాశం ప్రజలకు లభించిందన్నారు.

"పుట్టగొడుగుల్లాగా" పుట్టుకొచ్చినపార్టీలు స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేవనీ, మధ్యంతర ఎన్నికలలో సవాల్ చేస్తూ పోటీ చేస్తామని ప్రధాన కార్యదర్శి శ్రీ దేవన్ నారాయణ్ యాదవ్ అన్నారు.

జనసంఘ్ మంత్రి వ్యాఖ్య

తొలిసారిగా మన దేశంలో ఒక ముఖ్యమంత్రి మెజారిటీ కలిగియుండి కూడా శాసనసభను రద్దుచేసి రాష్ట్రపతిపాలన విధించి, మధ్యంతర ఎన్నికలను నిర్వహించ వలసిందిగా కోరారు.

రాష్ట్రపతిపాలన విధింపువల్ల అభివృద్ధి నిరోధక శక్తులకు గట్టిదెబ్బ తగిలింది. ప్రజలు సరియైన వ్యక్తులను ఎన్నుకునే అవకాశం లభించిందని బీహార్ ఐక్యసంఘటన ప్రభుత్వంలోని జనసంఘ్ మంత్రి శ్రీ రామదేవ్ మహతో సంతోషాన్ని వ్యక్తపరచారు.

శాసనసభ్యులు అన్సారి వ్యాఖ్య

రాష్ట్రపతిపాలన విధింపు దురదృష్టకరం. పక్షాలు మారుస్తూ ప్రభుత్వ స్థిరత్వానికి భంగం కలిగే రాజకీయ అస్థిరత ఏర్పడిన సందర్భంలో ఈ చర్యకు మినహా మరే మార్గం లేదని బీహార్ ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీ అబ్దుల్ ఖయూమ్ అన్సారీ తన అభిప్రాయాన్ని తెలిపారు.

లోక్ తాంత్రిక్ కాంగ్రెస్ మాజీ మంత్రి వ్యాఖ్య

రాష్ట్రపతి పాలన విధించాలనే నిర్ణయం ముందుగానే జరిగిందనీ, తిరిగి వాయిదా వేయకుండా బీహార్‌లో మధ్యంతర ఎన్నికలు త్వరలో జరపాలనీ మాజీ మంత్రి లోక్‌తాంత్రిక్ కాంగ్రెస్ సభ్యుడు పండిట్ హరినాథ్ మిశ్రా సూచించారు.

కాంగ్రెసేతర పార్టీలలో సమన్వయం కుదరక పోయినందువల్ల రాష్ట్రపతిపాలన విధింపు తప్పలేదని అయిందని పి. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ ఎన్. జి. గోరే వ్యాఖ్యానించారు.

ఇప్పుడుపొందిన ఫలితాలనుండి గుణపాఠం నేర్చుకొని వచ్చే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసేతర పార్టీలన్నీ ఐక్యంగా నిలబడాలని ప్రజాతంత్ర విధానాలను బలపరిచే పార్టీలను ఆయన ఒక ప్రకటనలో కోరారు.

గిద్దలూరు తాలూకాలో

శిస్తు రిమిషన్ సొమ్ము అధికార్లచే స్వాహా

తిరిగి యిప్పిస్తానని రైతు ప్రతినిధులకు జిల్లా కలెక్టరు హామీ

గిద్దలూరు, జూన్ 30

కర్నూలు జిల్లా గిద్దలూరు తాలూకా రైతాంగానికి శిస్తు రిమిషన్ క్రింద చెల్లించిన మొత్తాన్ని వాపసు యిస్తాననీ, రైతాంగం చెందిన మొత్తాన్ని స్వాహాచేసిన ఉద్యోగులపై తగు చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టరు హామీ యిచ్చారు.

గిద్దలూరు మకాంలో వున్న జిల్లా కలెక్టరువద్దకు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి, రైతు నాయకులు శ్రీయుతులు కుగాలు బసవయ్య, డి. వెంకటరంగయ్య జూన్ 25 న రాయబారం వెళ్ళి తాలూకా రైతుల పరిస్థితులు వివరించగా, కలెక్టరు పై విధంగా సమాధానం యిచ్చారు.

1935 - సంవత్సరం 1375 వ ఫసలీలో వర్షాభావం ఫలితంగా గిద్దలూరు తాలూకాలో 54 గ్రామాలలో శిస్తు పైనుండి సగం, అరిశె పైనుండి పూర్తి శిస్తు రెమిషన్ ప్రభుత్వం యిచ్చింది. కాని శిస్తువసూళ్ళ అనంతరం పై ఉత్తర్వు వచ్చినందున 1377 వ ఫసలీలో రిమిషన్‌ను పన్నులో తగ్గించకుండా రివెన్యూ ఉద్యోగులు స్వాహాచేశారు. మొత్తం శిస్తువసూలు చేశారు. ఫిర్యాదుగా పై అంశాన్ని తహశీల్దారు దృష్టికి రైతుసంఘం తెచ్చినా పట్టించుకోలేదు.

బొగ్గుధర పెంపు

(1 వ పేజీ తరువాయి)

టన్ను బొగ్గుకు రు 2.85 లు సరఫరా చేయాలని ఒప్పందం కుదిరిపోయింది.

ప్రభుత్వ రంగంలోవున్న సింగరేణి కాలరీలలో ఆర్థికనష్టంలోనే ఒప్పందం కుదరనున్నదని ప్రభుత్వ ప్రతినిధి తెలుపుతున్నారు.

ఎన్నిక చేసిన "ఎ" గ్రేడు బొగ్గుకు టన్నుకు రు 4.11 లుగా ఎన్నిక చేసిన "బి" గ్రేడు మరియు ఒకటవ గ్రేడుబొగ్గు టన్నుకు రెండు రూపాయల పెంపును బోర్డు సిఫారసు చేసింది.

రైల్వేల ఖర్చుల పెరుగుదల

సంవత్సరానికి 1170 లక్షల టన్నుల బొగ్గు రైల్వేలకు అవసరమౌతుంది. అందులో 70 శాతం ఒకటవ గ్రేడ్ బొగ్గు అవసరమౌతుంది. ఈ ధర పెంపువల్ల ఈ సంవత్సరం రైల్వేల బడ్జెట్‌లో ప్రదర్శించిన మిగులులో రు 1.5 కోట్లు కోల్పోతుంది.

నదీజలాల వివాదపు సత్వర పరిష్కారం

పాకిస్తాన్ విదేశాంగమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, జూన్ 30

ఫరక్కా బ్యారేజి వివాదాన్ని ఇంకా కొనసాగనీయక అవసరమైతే ఈ విషయాన్ని ఒక అంతర్జాతీయ సంఘానికి నివేదించి వీలయినంత తొందరలో పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ విదేశాంగమంత్రి అర్షద్ హుస్సేన్ నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభలో తెలియజేశారు.

ఈ విషయాన్ని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. తూర్పు ప్రాంత నదీ జలాల వివాద విషయమై పరిష్కరించుకోవటానికి మంత్రి స్థాయిలో చర్చలు జరగాలని భారత్‌కు పాకిస్తాన్ సూచించిందని అర్షద్ హుస్సేన్ నిన్ననే శాసనసభలో ప్రకటించారు.

ఒకవేళ అలా పరిష్కారం కాని యెడల మధ్యవర్తి తీర్పుకు నివేదించాలని అర్షద్ హుస్సేన్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

"మనదేశ భద్రత, సమైక్యతలకు విఘాతం కలగకుండా చూడటమే మన విదేశవిధానం" అని అర్షద్ హుస్సేన్ శాసనసభలో ప్రసంగించారు. ఇతర దేశాలతోను, పొరుగు దేశాలతోను శాంతియుత పరిష్కారాలతో సఖ్యంగా మెలగడమే మనదేశ విదేశ విధానపు ప్రధానాశయమని అన్నారు.

కాశ్మీరు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయన కాశ్మీరు సమస్యను కాశ్మీరు ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన అన్నారు.

కాశ్మీరు ప్రజల హక్కులు స్వాతంత్ర్యాలు చాలా కాలంగా హరించి పోయాయని అయినప్పటికీ కాశ్మీరు ప్రజల స్వేచ్ఛా వాంఛ అణగారిపోలేదని ఆయన అన్నారు.

ఆ స్వాతంత్ర్యంకోసం స్వయం నిర్ణయం కోసం కాశ్మీరు ప్రజలు పోరాటం సాగిస్తారని ఆయన అన్నారు.

కాశ్మీరులో సైన్యాలు పెంచినంత మాత్రాన పాకిస్తాన్ తన మూల సిద్ధాంతాలను విడనాడి ఒప్పందం చేసుకోదని శ్రీ అర్షద్ హుస్సేన్ అన్నారు.

కామెర్ల రోగముతో బాధపడుతున్న హిందీ నటి మీనాకుమారి లండన్‌లో చికిత్స పొందుతుంది. ఆమె పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని డాక్టర్లు ప్రకటించారు.

రేడియో

మంగళవారం జూలై 2
శక 1890 ఆషాఢ 11

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.07 వందేమాతరం. ఉషోదయం; ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: అన్నమాచార్య కృతులు - కన్నడ ప్రాంతపు భక్తిగేయం: 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పొలం పనులు: 7.00 తె. వా: 7.15 అడాల లలితాదేవి: 7.45 సంగీత శిక్షణ (జూనియర్లకు): 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు హై. రిలే; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి - స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.10 హైస్కూళ్ళకు (హై. రిలే): 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం (రామాయణమునుండి): 6.30 చిత్రతరంగిణి - ఫిల్మ్ సంగీతం: 7.00 తె. వా: 7.15 ఎంటిసీములు: 7.45 రేడియో వార్తావాహిని: (హై రిలే): 8.00 లలిత సంగీతం: 8.15 ఆంగ్లం: 8.30 ఢి. రిలే: 8.40 ప్రాదేశిక్ సుగం సంగీత్: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 హైదరాబాద్ రిలే; 10.30 అం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం: మంగళధ్వని - కార్యక్రమవివరణ: 6.40 అం. వా: 6.45 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సావిత్రీ సత్యమూర్తి: వయొలిన్: 7.45 ఢి. రిలే; 7.45 సంకీర్తనం: 7.55 సూక్తి ముక్తావళి: 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వాద్యగోష్ఠి - నిలయవిద్వాంసులు: 9.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు 9 వ తరగతి: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 ఢి. రిలే: 1.30 అం. వా: 1.40 వ్రతసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - లలితసంగీతం: 2.10 ఉన్నత శాలలు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా (ఉర్దూ) (హైదరాబాదు - కడపలు మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు. వివిధ సంగీతం; 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 పద్య పఠనము - శ్రీపాద గోపాలకృష్ణమూర్తి: 7.30 చిత్రసీమ: 7.45 రేడియో వార్తావాహిని: 8.00 మీరు కోరిన పాటలు: 8.30 ద్వారం రమణమూర్తి: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 గోగ్రహణం - హరికథా కాలక్షేపం మడికొండ సత్యనారాయణశాస్త్రి. 10.30 అం. వా: 10.25 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై)
సా॥ 5.55 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5.55 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై)
సా॥ 5.55 నుండి రా 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ 1060 కిలో సై.

మధ్యాహ్నం: 2.00 శాస్త్రీయ సంగీత్: 2.10 ఉ. వా: 2.20 శాస్త్రీయ సంగీత్: 2.30 స్త్రీల కార్యక్రమం (ఉర్దూ): 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 7.30 శాస్త్రీయ సంగీత్: 8.00 మరాఠీ శ్రోతలకు: 8.30 రేడియో న్యూస్ రీల్: 8.40 శాస్త్రీయ సంగీత్. 9.00 చిత్రపట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూ కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.57 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి. బాలరామాయణం నిత్య తిరుమణం: 7.30 ఎ. వేదనాయకి: 8.00 అం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం, 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
[సా॥ 5.30 నుండి 6.05 వరకు 60.98 మీటర్ల పై కూడా]

సాయంత్రము: 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ సెయిదిగళ్ 6.30 ప్రసిద్ధ ప్రబంధము - ప్రవచనం; 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి: 7.30 చిత్రగానం: 8.00 ఎ. వేదనాయకి: 8.30 రేడియో న్యూస్‌రీల్: 8.40 వివిధ సంగీతం: 8.45 నగరదర్శనం: 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 పాశ్చాత్య సంగీతం: 10.30 అం వా: 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

తట్టేపల్లి అటవీ భూమిని లంబాడీ సాగుదార్లకివ్వాలి

రాష్ట్ర మంత్రులకు రైతు, వ్యవసాయ కార్మిక నాయకుల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 29

హైదరాబాద్ జిల్లా తాండూరు తాలూకా తట్టేపల్లి, ననమడుగులలోని తండా అటవీ భూమిని, భూమిలేని లంబాడీ సాగుదార్లకు ఇవ్వాలని నేడు రాష్ట్ర అటవీశాఖ రెవిన్యూ మంత్రులను కలుసుకున్న ప్రతినిధివర్గం కోరింది.

ఈ భూములో అనేక ఏండ్లు లేదు ఈ భూమిని సాగుచేసే లాయకీపరని లంబాడీలు భూములు లేకుండా పేదరికాన్ని అనుభవిస్తున్నారు. మంత్రులను కలుసుకున్న ప్రతినిధివర్గంలో తాండూరు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ మహబూబ్ పటేల్, ఒక లంబాడీ సాగుదారు కూడా వున్నారు. ఈ భూములను సాగుదారులకు ఇవ్వాలని నిర్ణయించాలని వారు కోరారు.

మెదక్ జిల్లా గౌని గుండ్లపల్లి, ఎస్. కొండాపురంలలోని ఖరీజ్‌ఖాతా (పట్టా భూములు) భూములు సాగుదారులపై అటవీశాఖాధికారులు పోలీసులు జరుపుతున్న బీభత్సకాండను గురించి జిల్లా కలెక్టరుకు లోగడ ఒక ప్రతినిధివర్గం వివరించింది. అయితే జిల్లా కేంద్ర కార్యాలయమయిన సంగారెడ్డినుంచి కలెక్టరు వెళ్ళిన తరువాత తిరిగి అటవీశాఖాధికారులు, పోలీసులు 250 ఎకరాల భూమి సాగును అడ్డడానికి ప్రయత్నిస్తూ బీభత్సకాండను ప్రారంభించారు.

ఈ విషయము నేడు శాసనసభ్యుడు శ్రీ స్వర్ణవేమయ్య, ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి, ప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. కృష్ణారావు, శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు శ్రీ గులాం దస్తగిరి, పైన చెప్పబడిన గ్రామాలకు చెందిన ఎందరో వ్యవసాయ కార్మికులు నేడు మంత్రులను కలుసుకున్నారు.

ఈ భూములు చాలాకాలంనుండి సాగు చేయబడుతున్నవని వారు చెప్పారు. రెవిన్యూ రికార్డులు, భూమిశిస్తు చెల్లిస్తున్న రశీదులు, జమాబందీ (పహణీపట్టీ) రికార్డులు వున్నాయని, దీర్ఘకాలంగా సాగుచేస్తున్నా ఈ భూముల సాగుదార్లపై అటవీశాఖాధికారులు జోక్యం చేసుకోవడం అర్థరహితమైనదని వారు చెప్పారు. సాగుదారులతో జోక్యం కలిగించుకోకుండా అటవీ అధికారులకు తక్షణం 'స్టే' ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

తక్షణం విషయాన్ని పరిశీలించి చేయగలిగినది చేస్తామని మంత్రులిరువురూ అంగీకరించారు.

—సాగును కొనసాగించవచ్చని అందువల్ల రుతువు దాటిపోకుండా తమ భూములను సకాలంలో సాగుచేసేందుకు వీలవుతుందని నాయకులు వ్యవసాయదారులకు చెప్పారు.

ఈ గ్రామాలచుట్టు ఎటు 5, 6 గ్రామాల్లో కూడా ఇటువంటి పున్నదని ఆ విషయం కూడా ప్రతినిధివర్గం మంత్రుల దృష్టికి తెచ్చింది.

రాంపుర్ రాజా పార్టీ ఫిరాయింపుల చరిత్ర

పాట్నా, జూన్ 29

రాంపుర్ రాజా తన రాజకీయ జీవితాన్ని 1946 లో ప్రారంభించారు.

1957 లో ఆయన అప్పటి రెవెన్యూ మంత్రి శ్రీ కృష్ణవల్లభ్ సాహేబును గిరిది నియోజకవర్గంలో ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు. బీహార్‌లో హజారీబాగ్ జిల్లాలోని మొత్తం 17 స్థానాలలోను 1957 ఎన్నికల్లో రాంపుర్‌రాజా, అతని అనుచరులే గెలుచుకున్నారు.

1960 లో సార్వభౌముల స్వతంత్ర పార్టీలో చేరి బీహార్ స్వతంత్రపార్టీ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు.

1962 ఎన్నికల తర్వాత బీహార్ శాసనసభలో ఆయన 50 స్థానాలను గెలుచుకున్న స్వతంత్రపార్టీ తరపున ప్రతిపక్షనాయకులుగా అధికారాన్ని స్వీకరించారు.

ఆ రోజుల్లోనే రాజావారు తన రంగుల మార్పిడిని తీవ్రం చేశారు.

రాంపుర్‌రాజా అప్పటి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సహాయ్ (కాం) తో ఒప్పందాన్ని పెట్టుకున్న ఫలితంగా రాజావారి గనుల వ్యాపారానికి కోట్లాది కాంట్రాక్టుల ద్వారా లభించింది.

ఆ పిమ్మట రాజావారు 1964 లో స్వతంత్ర పార్టీ నాయకత్వానికి తమ అధిపత్యం ఉండదనుకుని మిత్రులతో తన అనుచరులతో స్వతంత్ర పార్టీకి సలాంకొట్టి అధికారపార్టీ అయిన కాంగ్రెసులోనే చేరిపోయారు.

మళ్లీ ఆ సంవత్సరంలోనే గడవక ముందే ఆయన 1967 ఎన్నికలలో తన అనుచరులకు కాంగ్రెసు టిక్కెట్లు ఇవ్వలేదనే కారణంతో కాంగ్రెసుకు కూడా సలాం కొట్టారు.

తరువాత శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హాతో కలిసి జన కాంగ్రెస్ పేర ఒక కొత్త పార్టీని స్థాపించారు. తరువాత ఆ పార్టీని తీసుకెళ్ళి భారతీయ క్రాంతిదళ్‌లో కలిపేశారు (జూన్ 28 హిందూస్థాన్ పత్రికనుండి)

కలిసి పనిచేసే విషయమై చర్చలు

కేరళ ఆర్. ఎస్. పి. ఎస్. ఎస్ పి. ల మధ్య

తిరువనంతపురం, జూన్ 21

శాసనసభలోపల బయటా కలిసి పనిచేసే విషయమై తమ పార్టీకి రివల్యూషనరీ సోషలిస్టు పార్టీకి మధ్య చర్చలు జరిగినట్లు కేరళ శాసనసభలోని తిరుగుబాటు ఎస్. ఎస్. పి. పక్ష కార్యదర్శి శ్రీ బి. మాధవన్‌నాయర్ నేడిక్కడ ప్రకటించారు.

ఇందుకు ఒకసమన్వయసంఘం ఏర్పాటు చేయబడినట్లు కూడా ఆయన వెల్లడించారు. ఈ విషయం జూలై 7న ఎర్నాకుళంలో జరిగే తమపార్టీ సమావేశంలో చర్చించబడుతుందని కూడా ఆయన వెల్లడించారు.

రెండుపార్టీల రాష్ట్ర కమిటీల సమావేశం జరిగిన అనంతరం ఈ చర్చలు కొనసాగుతాయని కూడా ఆయన వెల్లడించారు.

రెండుపార్టీలు కలిసిపోయే సమస్యపై ఉభయపార్టీల మధ్య కొన్ని అభిప్రాయ భేదాలున్నాయని ఆయన వెల్లడించారు.

తిరుగుబాటుకిచెందిన ఒకవ్యక్తి ఇటీవల ఢిల్లీలో పి. ఎస్. పి తోనూ, 'కొన్ని ఇతర పార్టీలతోనూ సంభాషణలు జరిపినట్లు, పి. ఎస్. పి తో సంభాషణలు ప్రోత్సాహకరంగా వున్నట్లు ఆయన వెల్లడించారు.

ఐక్యంఅయిన సమైక్య సంఘానికి అధికార ఎస్. ఎస్. పి కి ప్రాతినిధ్యం ఉండాలనటం అర్థరహితం అని ఆయన అన్నారు.

భారత్-ఇటలీ విమాన సర్వీసులకో ద్విముఖ పన్ను రద్దు

న్యూఢిల్లీ, జూన్ 27

భారత్ - ఇటలీ జాతీయ విమాన సర్వీసులపై ద్విముఖ పన్నును రద్దుపరిచే విషయంలో ఉభయదేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

రోమ్‌లో ఇటీవల భారత ఆర్థిక కార్యదర్శి శ్రీ పింగ్ జరిపిన సంభాషణలఫలితంగా ఇది సాధ్యపడింది. ఈ విధమైన ఒప్పందం పై త్వరలో రెండు దేశాలమధ్య సంతకాలు జరుగుతాయి. ఆయన నేడు ఢిల్లీ తిరిగి వచ్చారు. బ్రిటన్‌తోకూడా ఈ విధమైన ఒప్పందానికి సంప్రదింపులు జరిగినా అవి ఇంకా అపరిష్కృతంగా మిగిలిపోయాయి. త్వరలో ఢిల్లీలో మరల ఆ చర్చలు కొనసాగుతాయి.

సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఈనెల 5 వ తేదీన మాస్కోలో లెనిన్ సమాధిని సందర్శించింది.

యార్క్‌షైర్ చే 4 వికెట్లకు 271 పరుగులు

షెఫీల్డ్ (ఇంగ్లండ్) జూన్ 29

యార్క్‌షైర్-ఆస్ట్రేలియా జట్లమధ్య నేడు ప్రారంభమైన మూడు రోజుల క్రికెట్ పోటీలో వాతావరణం తడిగావుండి అనుకూలంగా లేకపోయినప్పటికి యార్క్‌షైర్ తన ఆరు గంటల ఆటలో ఆస్ట్రేలియాపై నాల్గు వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది.

స్టాన్‌ఫర్డ్, బాయ్‌కాట్ కలిసి 230 నిముషాలలో 105 పరుగులు చేసి ఆస్ట్రేలియాపై షార్ప్ 86 పరుగులు సాధించి యార్క్‌షైర్ మొదటి వికెట్‌కి సాధించి నుంచి ఎవరూ షైర్‌ను ముందుకు తీసుకువెళ్ళారు. వారు వేగాను 1 సిక్సర్‌ను 10 బౌండరీలను సాధించారు. యార్క్‌షైర్‌జట్టు టీ విరామ సమయానికి బాయ్‌కాట్, షార్ప్ కలిసి 165 నిముషాలకి రెండు వికెట్లకు 137 పరుగులు చేసింది.

ఢిల్లీపై మహారాష్ట్ర విజయం

జాతీయ స్త్రీల జూనియర్ హాకీ సెమిఫైనల్స్‌లో

పాటియాలా, జూన్ 29

ఇక్కడ జరుగుతున్న జాతీయ స్త్రీల (జూనియర్) హాకీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహారాష్ట్రజట్టు, ఢిల్లీ జట్టును ఓడించి ఫైనల్స్‌కు చేరుకుంది.

స్కోరు: 6.0

నేటి విజేతలైన మహారాష్ట్ర జట్టు రేపు జరగబోయే ఫైనల్స్‌లో పంజాబుతో ఆడుతుంది.

సురేష్ గోయల్‌పై దిపూఘోష్ గెలుపు

చాచా నెహ్రూ బాడ్మింటన్ సెమిఫైనల్స్‌లో

అలహాబాద్, జూన్ 29

ఇక్కడ నేటి సాయంత్రం జరిగిన చాచా నెహ్రూ బాడ్మింటన్ టోర్నమెంటు సెమిఫైనల్స్‌లో భారత నెం. 2 ఆటగాడు దిపూఘోష్ భారత నెం. 1 ఆటగాడు సురేష్‌గోయల్‌ను 15.6, 15.12 స్కోరుతో ఏకధాటిగా ఓడించాడు.

"రిబేటు స్కీము పునరుద్ధరించాలి"

తూ. గో. జిల్లా చేనేత సహకార సంఘ ప్రతినిధుల సమావేశం డిమాండ్

రాజమండి, జూన్ 27

రిబేటు స్కీము వెంటనే పునరుద్ధరించాలని, గత మూడు సంవత్సరాలుగా యివ్వతేలిన రిబేటు బకాయిలను ప్రాథమిక సొసైటీలకు యివ్వాలని, జూన్ 20వ తారీఖు రాజమండ్రిలో జరిగిన తూర్పు గోదావరిజిల్లా చేనేత సహకారసంఘ ప్రతినిధుల సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

తూర్పు గోదావరిజిల్లా చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం జూలై 20వ తేదీన రాజమండ్రిలో శ్రీ వానపల్లి సూర్యనారాయణ అధ్యక్షతను జరిగింది.

జిల్లాలో పలు తాలూకాల నుంచి వివిధ రాజకీయాభిప్రాయాలుగల చేనేత ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అయితే జిల్లాలో చేనేత కాంగ్రెసు నాయకులుగా ముఖ్య కార్యకర్తలుగా సమావేశానికి ఆహ్వానించినప్పటికీ, వారు హాజరుకాలేదు. జిల్లా చేనేత సంఘం వాంఛించిన అఖిలపక్ష సమైక్య చేనేత ఉద్యమం" పట్ల వారు వేర్పాటు వైఖరిని ప్రదర్శించారు. అయినప్పటికీ ఇంతవరకూ చేనేత కాంగ్రెసు నాయకులను అనుసరిస్తున్న చేనేత ప్రతినిధులు రావటం విశేషం.

జిల్లా చేనేతసంఘం కార్యదర్శి శ్రీ అల్లక తాతారావు సమావేశాన్ని ప్రారంభిస్తూ యిలా అన్నారు:

ఐక్య ఉద్యమ వేదికపైన సమీకరణ కావడానికి చేనేత కాంగ్రెసు నాయకులు తటపటాయిస్తున్నారు. బహుశా వారి ఏకఛత్రాధిపత్యానికి సమైక్య వేదిక భంగం కల్గిస్తుందని చేనేత కాంగ్రెసు నాయకులు తటపటాయిస్తున్నారు. కాని, అధికారాలకూ ఇతరవ్యామోహాలకు ప్రాధాన్యతనివ్వకుండా సమైక్య చేనేత ఉద్యమ నిర్మాణం కొరకు కృషిచేసే ఏ రాజకీయ చేనేత నాయకత్వమైనా చేనేత కార్మికులకు విలువైన సేవ చేయగలదని. చిత్తశుద్ధితో చేనేత సమస్యల పరిష్కారానికి వత్తిడి చేసే శక్తులను గుర్తింప చేయాలనేదే నేటి ఐక్య చేనేత ఉద్యమానికి ప్రధాన లక్ష్యం కావాలని, మా చేనేతసంఘం వాంఛిస్తోంది. అందుచేత వారికిగల భయసందేహాలను నివృత్తి చేసుకుని సమిష్టికార్యాచరణకు తోడ్పడాలని చేనేత కాంగ్రెసు శ్రీ తాతారావుగారు విజ్ఞప్తి చేస్తూ తమ ప్రసంగాన్ని ముగించారు.

తరువాత ఆంధ్రప్రదేశ్ చేనేతసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుత్సల సత్యనారాయణ, ప్రదేశ్ చేనేతసంఘ కార్యదర్శి శ్రీ కడుపు రాములు, జిల్లా చేనేత సంఘ ఎక్జిక్యూటివ్ సభ్యులు శ్రీ పకాల రామారావు ప్రసంగించారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాల పాలకవర్గాల అసమర్థతవల్ల సొసైటీలు మూతపడుతున్నాయని, లేదా నష్టాలు వస్తున్నాయని కొంతమంది సహకారోద్యమ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే మరి ఆప్కో, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో స్టేట్ సొసైటీ, 'ఆప్కో' మేనేజ్‌మెంటు చేసే లక్షలాది రూపాయల నష్టపెట్టిన ఉదంతాలు చారిత్రక సత్యాలుగా యున్నాయి. ఈ నాటికీ వీరాం, గుంటకల్లు మొదలగు సహకార స్పిన్నింగ్ మిల్లుల పరిస్థితి ఆందోళనకరంగా వుంది. ప్రాథమిక సొసైటీలు కష్టించి సంపాదించిన సహకారోద్యమ సహాయం పూర్తిగా వారించిపోయింది. నాటి పాలక వివేకహీనతవల్లనే గోదావరి జిల్లా. అయితే ఆ చేనేత కాంగ్రెసువారు మాత్రం ఈ కుంభకోణం జరిపినవారిని ఇప్పటి సహకార సంస్థలలోనూ నిలిపి ఉంచి ఈ నిందను మోయలేని వారి పోషణకు జీవం పోస్తున్నారు. అందుచేతనే ఏవు చేనేత సమస్య పరిష్కారానికి పోరాడే ఉద్యమానికి నాయకులుగా కాకుండా కేంద్ర సంస్థలను ఏకస్వామ్యంగా చలాయిస్తూ కాలుకున్నారు. ఇప్పుడు రూపొందించవలసిన అవసరం గురించి చేనేత కార్యకర్తలు తీవ్రంగా ఆలోచించి సమిష్టి చేనేత ఉద్యమాన్ని ఏర్పరచే దానిని శ్రీపుత్సల సత్యనారాయణ ఉపోద్ఘాతంచేసారు.

తరువాత జరిగిన చర్చల్లో శ్రీయుతులు కృష్ణంరాజు, ఎస్. సత్యనారాయణ, నక్కిన వెంకటేశ్వరరావు, గంపల వీరభద్రశర్మ మొదలగు వారు పాల్గొన్నారు.

చేనేత కాంగ్రెసు ఒకవైపు సహకార సంఘాల ప్రయోజనాన్ని గురించి సిద్ధాంత ప్రచారం చేసి, మరోవైపు వాటిని నెలగొట్టుటకు అంగీకరించారు. సంతకాలు చేయటాన్ని, ప్రాథమిక సంఘాలకు నిర్ణీత ధరలకు ఇవ్వవలసిన రంగులు, రసాయనాలను బ్లాక్‌మార్కెట్టు చేయటాన్ని స్పిన్నింగు మిల్లుల యొక్క అక్రమాలను అలక్ష్యం చేశారు. ప్రతినిధులు శ్రీ సంగా వియ్యన్నగారు ప్రదేశ్ హేండ్లూం డైరెక్టరువారి ఉత్తరువు అమలు జరగాలని, ప్రస్తుత నూలు ధరల విధానాన్ని సంస్కరించాలని, చేనేత సమస్యల పరిష్కార సాధనకు సమైక్య కార్యాచరణ అవసరమని అభిప్రాయాలను చర్చలలో పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.

అనంతరం ఈ దిగువ తీర్మానాలు చేశారు.

తీర్మానాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిబేటుస్కీమును రద్దుచేయడం పూర్తిగా అన్యాయం. ఆ పర్యవసానంగా చేనేత రక్షణకు గొడ్డలిపెట్టుగా పరిణమించింది. ప్రస్తుతం చేనేత సహకార రంగాన్ని సంక్షోభంనుంచి తొలగించుటకూ ఇవ్వబడుతున్న రిబేటుస్కీమును వెంటనే ప్రకటించాలి. ఇందుకోసం గత మూడు సంవత్సరాల నుంచి ఇవ్వబడకుండా ఇవ్వతేలిన రిబేటు బకాయిలు పూర్తిగా ఒకేసారి చెల్లించి సంఘాలను పునరుద్ధరించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరుతోంది.

2 ఆంధ్రప్రదేశ్ హేండ్లూం డైరెక్టరువారు ఇటీవల ప్రాథమిక సంఘాలకు నూలు కొనుగోలు అనుమతిస్తూ జారీచేసిన ఉత్తర్వును అమలు జరపటంలో లోకల్ మార్కెట్టు నూలు ధరలకూ కోఆపరేటివ్ మిల్లుల నూలు ధరలకూ గల వ్యత్యాసాన్ని సమన్వయపరిచే చర్యలు వెంటనే తీసుకోవాలని డైరెక్టరును ఈ సమావేశం కోరుతోంది.

3 ప్రస్తుత మార్కెట్టు మాంద్యంలో ప్రాథమిక సొసైటీల బట్ట నిల్వలను కేంద్ర చేనేత సహకార సంఘంచే కొనిపించేందుకు ప్రభుత్వం పూనుకోవాలని ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

ఇంకా, కేంద్ర చేనేత సహకార సంస్థలోనూ, కోఆపరేటివ్ మాసాయిటీలలోనూ, ప్రాథమిక సొసైటీలకు గల వర్గం ప్రాథమిక సంఘాలకు రిజర్వు బ్యాంకు అప్పులు ఇవ్వాలని. చేనేత కేంద్రాలలో వెంటనే డిపోలు తెరవాలని. మొదలగు తీర్మానాలు చేశారు.

సదరు తీర్మానాల క్రియారూపం కలిపించవలసినదిగా కోరుటకు హైదరాబాద్ మంత్రుల వద్దకు 15 మంది ప్రతినిధులతో రాయబారం వెళ్లుటకు నిర్ణయించారు. జూలై 8 వ తేదీన రాయబారం వెళుతుంది. రాయబార వర్గ ప్రతినిధులు జూలై 7 వ తేదీ నాటు రాజమండ్రి రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని, సదరు హైదరాబాదులో కలిసే ప్రతినిధులు "మ్యూజియం రోడ్, ఎ. పి. క్వార్టర్సు 167 నెంబరు గదిలో" సత్యనారాయణగారి ఇంట్లో కలుసుకుంటారని రాయబార వర్గ ప్రతినిధులు తెలియ గలరని ప్రకటించడమైంది.

తీర్మానాల తరువాత అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఎన్నికపై చర్చ జరిగి, 1966లో రాజమండ్రి తాలూకా ముక్కామలలో జరిగిన జిల్లా చేనేత సహకార సంఘాల సమావేశంలో ఎన్నిక కాబడిన యూనియన్ కమిటీకి ఈ దిగువ వారిని కో ఆప్ట్ చేయుటకు తీర్మానించడమైనది.

కమిటీకి చేర్చబడిన సభ్యులుగా శ్రీ వానపల్లి సూర్యనారాయణ, పెదాపురం శ్రీ సిరా మార్కండేయులు, తాపేశ్వరం శ్రీ పోలి నారాయణమూర్తి, గొల్లప్రోలు 4 శ్రీ యస్. ఆర్. శ్రీకృష్ణంరాజు బి. మామిడాడ శ్రీ గంపల వీరభద్రశర్మ, తాపేశ్వరం శ్రీ అల్లక తాతారావు - ఆదినారాయణపేట గార్లను ఎన్నుకోవడమైంది.

ఎయిడెడ్ టీచర్ల వేతన బట్వాడా జాప్యం

తాడేపల్లిగూడెం జూన్ 30

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయులకు ఏప్రిల్‌లో జీతములు యివ్వబడలేదు. 1968 జనవరిలో హెచ్చించిన కరువుభత్యం అన్నిశాఖల ఉద్యోగులకు యివ్వబడుతున్నది. కాని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 6 మాసాల దాకా యింతవరకు యివ్వకపోవడం, ప్రతినెల 1వ తేదీకి ఉపాధ్యాయుల వేతనములు చెల్లించుటకు ప్రభుత్వం వెంటనే తగు ఏర్పాటు చేయవలసిందిగా ఉపాధ్యాయులు కోరుచున్నారు.

అణ్వాస్త్ర పోటీ నివారించగల స్థితి

ఈనాడున్నదని జాన్సన్

నాష్‌విల్లి (అమెరికా) జూన్ 30

అమెరికా, సోవియట్ యూనియన్‌లు యిప్పుడు అణ్వాస్త్రాల పోటీని అదుపులో పెట్టగలస్థితిలో వున్నాయని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న యిక్కడ ఒక సభలో చెప్పారు.

సోమవారంనాడు వాషింగ్టన్‌లో అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకాలు జరిగాక తన అభిప్రాయాల్ని మరికొంత విపులీకరిస్తానని ఆయన అన్నారు.

వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే ఒప్పందం తరువాత యీ ఒప్పందం అత్యంత ప్రముఖమైంది అని జాన్సన్ వ్యాఖ్యానించారు.

భూమిశిస్తు రద్దు

మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి యస్. యస్. పి. హెచ్చరిక

భోపాల్, జూన్ 28

ప్రభుత్వ భూమిశిస్తు విధానంలో తాము సూచించిన మార్పులకు అంగీకరించకపోతే తాము సంయుక్త విధాయక్ దళ్‌ను బలపరిచేది లేదని, మంత్రివర్గంనుంచి కూడ ఉపసంహరించుకుంటామని, నేడు రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ జోషి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణసింగ్‌కు తంతిద్వారా తెలియజేశారు. రాష్ట్రపార్టీ కమిటీ, జాతీయ కమిటీ నిర్ణయాలను అనుసరించి జరుపుతున్నవని తెలియజేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ మంత్రులు శ్రీ అరిఫ్‌బేగ్, శ్రీ భగీరథనాయర్ రెండు నెలల క్రితమే సత్యాగ్రహంలో పాల్గొనేందుకు రాజీనామా చేశారు.

ముఖ్యమంత్రి పత్రిక విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సంయుక్త సోషలిస్టు పార్టీ, జూలై 6న జరగబోయే సమన్వయ కమిటీ సమావేశం వరకు తమ నిర్ణయాన్ని వాయిదా వేసుకోగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పి. టి. ఐ. డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా శ్రీగజేంద్ర గాడ్కర్

బొంబాయి జూన్ 29

బొంబాయి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, భారతసుప్రీం ప్రధాన న్యాయమూర్తి డా॥ పి. బి. గజేంద్రగాడ్కర్ పి టి ఐ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడుగా నేడు ఎన్నికయ్యారు. పార్లమెంటుసభ్యుడు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ స్థానే ఈయనఎన్నిక చేయబడినారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వ్యాపార అభివృద్ధి

నాలుగేళ్ళలో సుమారు 5 రెట్లు

బొంబాయి, జూన్ 30

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ బొంబాయి ప్రాంతీయశాఖ వ్యాపారం గత నాలుగు సంవత్సరాల కాలంలో 7 కోట్ల నుండి 35 కోట్ల రూపాయల టర్నోవర్ వరకు పెరిగింది.

బొంబాయిశాఖ ప్రెసిడెంట్ - డైరెక్టరు శ్రీ హెచ్. యన్. సుఖన్ నేడు పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ బొంబాయి ప్రాంతీయశాఖను 1956 లో ప్రారంభించామని తెలియజేశారు.

సంతాన నిరోధక ఆపరేషన్లు

రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూన్ 30

ఇద్దరు, ముగ్గురికంటే బిడ్డలు ఎక్కువ వుండటం లాభదాయకంకాదని, విధిగా అందరు గర్భనిరోధక పద్ధతి అనుసరించాలని నొక్కిచెప్పుతూ, యీ పద్ధతిని 1968-69 నాటికి విస్తరింపచేయాలని రాష్ట్రాలకు ఆరోగ్య-కుటుంబ నియంత్రణ కేంద్ర మంత్రిత్వశాఖ సలహా యిచ్చింది.

సంతానం కనే వయస్సుగల 9 కోట్ల మంది దంపతులకు 5 నుండి 5.3 కోట్లవరకు యిప్పటికే ఇద్దరు, ముగ్గురు పిల్లలున్నారని, అలాంటి దంపతులు కుటుంబ నియంత్రణ సిద్ధపడినందుకు వెంటనే సహాయం పొందాలని సూచించారు.

మిగిలిన 3½ నుండి 4 కోట్ల దంపతులు లూప్ యితర గర్భనిరోధక పద్ధతులను అనుసరించవచ్చు.

డాక్టరుగా వుండండి
పోస్టు ద్వారా హోమియోపతి నేర్చుకొని యం. హెచ్. డి. డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.
Hind Homeopathic College,
(V. A. H.) Sonepat, Haryana



అమర్‌కోస్
శుద్ధమైన గ్లూకోస్ పిండి
అందరికి మంచిది
త్వరగా శక్తినిచ్చును. అలసిపోయిన దేహమును ఉత్తేజపరచును.
50, 100 & 450 గ్రాముల పొట్లములలో దొరుకును.
అమర్‌చంద్ శోభాచంద్
మద్రాసు-3

వర్తమాన పరిణామాల మార్గదర్శిని

1. వర్తమాన వైరుధ్యాలు, పోరాట కర్తవ్యాలు పేజీలు 38 రు. 0-20
2. చరిత్ర నేర్పిన గుణపాఠాలు 44 0-20
3 మార్క్సిజం లెనినిజం-కమ్యూనిస్టుపార్టీ ఐక్యత 25 0-20

పోస్టేజి అదనం ప్రతులకు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ.2
విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు. హైదరాబాదు
ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాటగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకుడు: వెములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర [illegible] ప్రింటర్సు, విజయవాడ-4